విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 16 | volume: 1 , Issue: 16 | బుధవారం 13 ఆగస్టు 2025 పేజీలు : 8 వెల : 3.00

## లోక్‌సభ, రాజ్యసభల్లో చెరో రెండు బిల్లులు ఆమోదం



న్యూఢిల్లీ: బీహార్‌లో ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పార్లమెంట్ ఉభయ సభల్లో సోమవారం కూడా ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. ఉభయ సభలు ప్రారంభమైన కొద్దిసేపటికే వాయిదా పడ్డాయి. అనంతరం ప్రతిపక్ష ఎంపిలు ఎన్నికల సంఘం కార్యాలయానికి ప్రదర్శన చేపట్టడం, ప్రతిపక్ష ఎంపిలు అరెస్టు కావడంతో తిరిగి ప్రారంభమైన ఉభయ సభల్లో ప్రతిపక్షాలు లేకుండానే చెరో రెండు బిల్లులను ప్రభుత్వం ఆమోదించుకుంది. ఇందులో కీలకమైన నేషనల్ డోపింగ్ బిల్లు, ఆదాయపు పన్ను బిల్లులు ఉన్నాయి.సోమవారం లోక్‌సభను స్పీకర్ ఓంబిర్లా ప్రారంభిస్తూ ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించారు. ప్రతిపక్ష ఎంపిలు ప్లకార్డులు పట్టుకుని వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు. ఎస్ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలని, ఓటు చోరీ ఆపాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది.

మిగితా 7లో...

# ఢిల్లీలో దంచుతున్న వానలు



న్యూఢిల్లీ : దేశరాజధాని ఢిల్లీ–ఎన్సీఆర్ ప్రాంతం మంగళవారం భారీ వర్షాలతో అతలాకుతలమైంది. నోయిడా, ఘాజియాబాద్, గురుగ్రామ్, ఫరీదాబాద్ వంటి నగరాల్లో రహదారులు జలమయమయ్యాయి. వాహనాల రాకపోకలు తీవ్రం అంతరాయం ఏర్పడింది. అయితే, ఆగస్టు 17 వరకు ఆయా ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎమ్‌డీ) పేర్కొంది. ఈ వర్షాకాలంలో దేశవ్యాప్తంగా ఇప్పటివరకూ సాధారణ వర్షపాతం నమోదైనట్టు ఐఎమ్‌డీ తెలిపింది. జూన్ 1 నుండి ఆగస్టు 10 వరకు దేశం మొత్తం 539 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని వివరించింది. ఇది దీర్ఘకాల సగటు కంటే 1 శాతం అధికం. అయితే, కొన్ని రాష్ట్రాల్లో అతివృష్టి మరికొన్ని చోట్ల అనావృష్టి ఉన్నచట్టు కూడా ఐఎమ్‌డీ పేర్కొంది. 25 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం, 5 ప్రాంతాల్లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉన్నట్టు పేర్కొంది. 5 ప్రాంతాల్లో అధిక వర్షపాతం, లడాఖ్‌లో భారీ వర్షపాతం నమోదైంది. ప్రభుత్వాలు మరియు స్థానిక సంస్థలు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని కోరుతున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే వారు అత్యవసర నంబర్లను ఉపయోగించి సహాయం పొందవచ్చు. వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రయాణాలు, బహిరంగ కార్యకలాపాల్లో జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసరం.


## శ్రీ శైలం ప్రాజెక్టు 4 గేట్లు ఎత్తి నీటి విడుదల



అమరావతి : ఏపీలోని నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద నీరు వస్తుండడంతో నీటి పారుదలశాఖ అధికారులు 4 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ సీజన్‌లో మూడోసారి గేట్లు ఎత్తారు. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వస్తున్న నీటితో శ్రీశైలంలోకి 2,02,456 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా 2,09,199 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెచ్ రెగ్యులేటర్ నుంచి 35 వేల క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,808 క్యూసెక్కులు విడుదల చేస్తున్నట్లు అధికారులు వివరించారు. నాలుగు స్పిల్‌వే గేట్ల ద్వారా 1,08,076 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని చెప్పారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులకు గాను 882.70 అడుగులకు నీరు వచ్చి చేరిందన్నారు. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలకు ప్రస్తుతం 202.96 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు.

# టర్కీలో భారీ భూకంపం

## అనేక భవనాలు నేలమట్టం



తుర్కియేలోని బలికెసిర్ ప్రావిన్సులో 6.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. భూకంపం ధాటికి 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇస్తాంబుల్‌లోనూ భూమి కంపించిందని అధికారులు వెల్లడించారు. సిందిర్గి పట్టణంలో భూకంప కేంద్రం ఉందని, ఆ పట్టణంలో 16 భవనాలు నేలమట్టమయ్యాయని పేర్కొన్నారు. భవన శిథిలాల కింద చిక్కుకొని ఓ యువతి మృతిచెందిందగా, మరో 29 మందికి గాయాలయ్యాయని అధికారులు వెల్లడించారు. భవన శిథిలాలను తొలగించేందుకు రెస్క్యూ బృందాలు కృషి చేస్తున్నాయి. మరోవైపు, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ ఆకాంక్షించారు. భూకంప ప్రభావిత ప్రాంతాలలో జరుగుతున్న సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నానని ఎక్స్‌లో పోస్టు చేశారు. 2023లో 7.8 తీవ్రతతో సంభవించిన భూకంపం టర్కీలో మారణహోమాన్ని సృష్టించింది. భూకంప ధాటికి 53వేలకుపైగా ప్రజలు మృతిచెందగా, వందల్లో భవనాలు నేలమట్టమయ్యాయి. ప్రమాద తీవ్రత గురించి టర్కిష్ మంత్రి అలీ యెర్లికాయ విలేకర్లతో మాట్లాడారు. ఇస్తాంబుల్, పర్యాటక కేంద్రమైన ఇజ్మీర్‌తో సహా దేశంలో పశ్చిమాన ఉన్న అనేక నగరాల్లో భూకంపం సంభవించిదని పేర్కొన్నారు. ప్రమాద స్థలానికి వెంటనే విపత్తు దళాలు చేరుకొని సహాయ చర్యలు ప్రారంభించాయని చెప్పారు. భూకంప ధాటికి 16 భవనాలు కూలిపోయాయన్నారు. మూడు అంతస్తుల భవనం కూలిన ఘటనలో అందులో ఉన్న ఆరుగురు నివాసితులు ఉన్నారని, వారిని రెస్క్యూటీం క్షేమంగా బయటకు తీశారని ఆయన తెలిపారు. అయితే ఓ 80 ఏండ్ల వృద్ధుడు శిథిలాల నుంచి వెలికి తీసిన కొద్ది సేపటికే మరణించారని చెప్పారు.

# సిబ్బందికి మూడు రోజులు సెలవులు రద్దు



- భారీ వర్షాల దృష్ట్యా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం...
- వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని ఇన్‌ఛార్జ్ మంత్రులు, అధికారులకు సీఎం సూచన...
- హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావ జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచన...
- ముందస్తు చర్యలపై కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం...

తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఇన్‌ఛార్జ్ మంత్రులు, అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. మూడు రోజులు ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులు రద్దు చేయాలని సీఎం ఉన్నతాధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావ జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని, నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసుల సేవలు వాడాలని సూచించారు. ఆకస్మిక వరదలు వస్తే ఎయిర్ లిఫ్టింగ్‌కు హెలికాప్టర్లు ఉండేలా చూసుకోవాలని, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు

మిగితా 7లో...

## సైబర్ నేరాల్లో తెలంగాణ టాప్



సైబర్ నేరాల విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యధికంగా అప్రతిష్ఠను మూటగట్టుకుంది. దేశవ్యాప్తంగా నమోదవుతున్న సైబర్ క్రైమ్ రేటుతో పోలిస్తే తెలంగాణలో దాదాపు 10 రెట్లు అధికంగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ షాకింగ్ విషయాలను జాతీయ నేర గణాంకాల సంస్థ (ఎన్‌సీఆర్‌బీ) మంగళవారం విడుదల చేసిన 2022 మధ్యంతర డేటా వెల్లడించింది. ఎన్‌సీఆర్‌బీ గణాంకాల ప్రకారం, దేశవ్యాప్తంగా సైబర్ క్రైమ్ రేటు సగటున 4.8 శాతంగా ఉండగా, తెలంగాణలో ఇది 40.3 శాతంగా నమోదైంది. దీంతో ఈ జాబితాలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. దక్షిణాది రాష్ట్రాల్లోనే సైబర్ నేరగాళ్లు ఎక్కువగా క్రియాశీలంగా ఉన్నట్లు ఈ నివేదిక సూచిస్తోంది. కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఢిల్లీ 3.2 శాతం, పుదుచ్చేరి 3.9 శాతం క్రైమ్ రేటుతో సైబర్ నేరాలకు హాట్‌స్పాట్‌లుగా మారాయి. ఢిల్లీ పోలీసుల డేటా ప్రకారం, 2024లో సైబర్ మోసాల ద్వారా ఢిల్లీ వాసులు రూ. 817 కోట్లు నష్టపోయారు. 2025లో జూన్ 30 నాటికి మొదటి ఆరు నెలల్లోనే రూ. 70.64 కోట్లు కోల్పోయారు.దేశంలో సైబర్ నేరాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఇటీవల లోక్‌సభకు తెలిపారు. ఇందులో భాగంగా 'ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్' ఏర్పాటు చేశామని, ఆన్‌లైన్‌లో ఫిర్యాదుల కోసం 'నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్' ప్రారంభించామని వివరించారు. దీంతో పాటు, మహిళలు, చిన్నారులపై జరిగే సైబర్ నేరాలపై ప్రత్యేకంగా దృష్టి సారించేందుకు పోలీస్ విభాగాల్లో ప్రత్యేక యూనిట్లను కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఖజానా జువెలర్స్‌లో దొంగల బీభత్సం

# సిబ్బందిపై కాల్పులు

- ఆరుగురు సభ్యుల దొంగల ముఠా దాడి...
- అసిస్టెంట్ మేనేజర్ పై కాల్పులు...
- దొంగల కోసం గాలిస్తున్న 10 పోలీసు బృందాలు...

హైదరాబాద్ శివారు చందానగర్ లో దొంగలు రెచ్చిపోయారు. చందానగర్ లోని ప్రముఖ నగల దుకాణం ఖజానా జువెలర్స్ లో దొంగలు దోపిడీకి యత్నించారు. దొంగతనానికి పాల్పడుతున్న సమయంలో అడ్డుకున్న సిబ్బందిపై దాడి చేయడమే కాకుండా, కాల్పులు కూడా జరిపారు. ఈ కాల్పుల్లో సిబ్బందికి గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు రంగప్రవేశం చేయడంతో దొంగలు పారిపోయారు. పరారైన దొంగల కోసం పోలీసులు గాలిస్తున్నారు. గాయపడిన వారిని చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. దొంగలు తొలుత ఖజానా జువెలర్స్ గేట్ వద్ద ఉన్న సిబ్బందిని గాయపరిచి లోపలకు ప్రవేశించారు. ఆ తర్వాత షాపు లోపల ఎదురు తిరిగిన సిబ్బందిపై కాల్పులు జరిపారు. లాకర్ కీ ఇవ్వడానికి నిరాకరించిన

మిగితా 7లో...

## అమెరికాలో రోడ్డు ప్రమాదం.. హైదరాబాద్ విద్యార్థిని మృతి

- **రెస్టారెంట్‌లో భోజనం చేసి వస్తుండగా కారును ఢీకొట్టిన ట్రక్కు...**
- **అమెరికాలో ఎంఎస్ పూర్తి చేసిన శ్రీజ...**

అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన విద్యార్థిని శ్రీజ వర్మ దుర్మరణం చెందింది. భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి ఆమె తన అపార్ట్‌మెంట్ నుంచి భోజనం కోసం కారులో రెస్టారెంటుకు వెళ్లింది. తిరిగి వస్తుండగా కారును ఒక ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీజ తీవ్రంగా గాయపడి మృతి చెందింది. ప్రమాదం జరిగిన సమయంలో ఆమె స్నేహితురాలు కూడా కారులో ఉన్నట్లు సమాచారం. శ్రీజ వర్మ అమెరికాలో ఎంఎస్ పూర్తి చేసింది. సిద్దిపేట జిల్లా రామారుకల గ్రామానికి చెందిన శ్రీనివాస్ వర్మ, హేమలత దంపతులకు శ్రీజ వర్మ, శ్రేయ వర్మ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ కుటుంబం హైదరాబాద్‌కు వలస వచ్చింది. వారు మేడ్చల్ జిల్లా గండిమైసమ్మ చౌరస్తా సమీపంలోని శ్రీకృష్ణనగర్‌లో నివాసముంటున్నారు. శ్రీనివాస్ వర్మ డ్రైవర్‌గా పని చేస్తుండగా, ఆయన భార్య ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తోంది. చిన్నకూతురు శ్రేయా వర్మ కూడా ఎంఎస్ చేసేందుకు 20 రోజుల క్రితం అమెరికా వెళ్లింది.

# దున్నపోతు వీరంగం....




**-భయందోళనతో గ్రామస్తులు.....**

**దుబ్బాక ఆగస్టు 12 మన లివార్త ప్రతినిధి భూషణ్**

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం మంతూరు గ్రామంలో మొండితోకతో ఉన్న దున్నపోతు వీరంగం సృష్టించింది గత కొంతకాలంగా మంతూరు గ్రామస్తులను తన కొమ్ములతో పొడుస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంది దీనిని పట్టుకుందామని ఎంత ప్రయత్నించినా దొరకలేదు సోమవారం రోజున ఈ యొక్క దున్నపోతు ఇద్దరు వ్యక్తుల కాళ్ళకి తన కొమ్ములతో ఘోరమైన గాయం చేసింది వెంటనే గాయమైన వ్యక్తులని సిద్దిపేటలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు గ్రామస్తులంతా దున్నపోతును వెతికి పట్టుకొని గ్రామపంచాయతీ కక్షీర్ దగ్గర వేప చెట్టుకు కట్టేసినారు దీనిని మైసమ్మకి వదిలి పెట్టిన దున్నపోతు అని పెద్దమనుషులు స్పష్టం చేసారు కానీ మైసమ్మ దేవతకి ఎవరు వదిలారు అనేది మాత్రం తెలువలేదు గ్రామ ప్రజలంతా మైసమ్మ పండగ చేద్దామని నిర్ణయించుకున్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయం వార్షికోత్సవానికి ముస్తాబు



**-ఆలయంలో కొనసాగుతున్న శ్రావణమాసం పూజలు.....**

**గజ్వేల్ ఆగస్టు 12 (మన వార్త ప్రతినిధి జీ మురళి )**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయం వార్షికోత్సవ వేడుకలు విజయవంతం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ అన్నారు మంగళవారం గజ్వేల్ అయ్యప్ప ఆలయంలో నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్ సీనియర్ నాయకుడు బొగ్గుల సురేష్ తో కలిసి ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని, గజ్వేల్ లో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అనగా 13- 8- 2025 రోజున ఉదయం నుండి రాత్రి వరకు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదం అందజేయడం జరుగుతుందని ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో పురోహితులు నంద బాల శర్మ, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు లగిశెట్టి దుర్గం, ప్రధాన కార్యదర్శి బచ్చు రవీందర్, సంయుక్త కార్యదర్శి పోలిశెట్టి శ్రీనివాస్, కోశాధికారి నారాయణరెడ్డి, సభ్యులు కైలాస ప్రశాంత్,వెంకటేష్, ఉమేష్,భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నంగునూరి సత్యనారాయణకు సన్మానం



**గజ్వేల్ ఆగస్టు 12 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మాజీ ఉపసర్పంచ్ నంగునూరి సత్యనారాయణ ఇటీవల ప్రజా బంధు అవార్డు స్వీకరించిన సందర్భంగా మంగళవారం గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల భద్రయ్య ఆధ్వర్యంలో ప్రజాబంధు నంగునూరి సత్యనారాయణకు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా మల్యాల భద్రయ్య మాట్లాడుతూ నంగునూరి సత్యనారాయణ సేవలు అభినందనీయమని, వివిధ సందర్భాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుపేదలకు వస్త్ర దానం, నిత్యావసర సరుకులు అందజేస్తూ అలాగే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విశేష సేవలు చేస్తూ నేత్రదానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, మంచి గుర్తింపు తెచ్చుకున్న నంగునూరి సత్యనారాయణకు ప్రజాబంధు అవార్డు రావడం మాకు సంతోషంగా ఉందని, రాబోయే కాలంలో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో, ఆర్యవైశ్య నాయకులు కాశీనాథ్, కైలాస ప్రశాంత్, ఉమేష్, సిరిపురం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ పోటీలు ప్రారంభించిన ప్రిన్సిపల్




**గంభీరావుపేట. ఆగస్టు 12 మనవార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు అనగా 12-08-2025 ప్రిన్సిపాల్ డాక్టర్. విజయలక్ష్మి అధ్యక్షతనస్పోర్ట్స్ అండ్ గేమ్స్ శాఖ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ప్రారంభించడం జరిగింది.క్రికెట్ పోటీల కార్యక్రమ ప్రారంభాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అనేవి విద్యార్థుల యొక్క శారీరక, మానసిక వికాసము మరియు వినయాన్ని అలవర్చడవే కాకుండా జీవిత భవిష్యత్తును కూడా మలుపు తిప్పడంలో ఈ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఎంతగానో ఉపయోగపడతాయనిమానసిక వికాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ క్రికెట్ పోటీలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్, ఎన్ ఎస్ ఎస్ పిఓపాక. ధర్మపురి ,ఐ కు ఏసికోఆర్డినేటర్ డి ఆర్ వైఆంజనేయులు, టీఎస్ కేసి కోఆర్డినేటర్ డాక్టర్ శ్రవణ్, డాక్టర్ ఆదివిష్ణు డాక్టర్ కె వి బిక్షమయ్య, శ్రీనివాస్, మనోహర్ ,నాన్ టీచింగ్ స్టాప్,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేయాలనిహొతెలియ చేసారు.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ వేడుకలు...




**శంకరపట్నం:ఆగస్ట్12(మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**

శంకరపట్నం మండలం సీపీఐ పార్టీ కార్యాలయం ముందు అఖిల భారత విద్యార్థి సమైక్య(ఏఐఎస్ఎఫ్) పతాకాన్ని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కనకం సాగర్ మంగళవారం ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,,ఏఐఎస్ఎఫ్ కు భారత దేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘం అని భారత దేశంలో ఘనమైన పోరాట చరిత్ర ఉందని అన్నారు.విద్యావిధానం ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలే ప్రాణంగా విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చదువు-పోరాడు అనే నినాధంతో ముందుకు సాగిందని పేర్కొన్నారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో పలు సమస్యలపై విద్యావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకులపై సమరశీల పోరాటాలు ఉద్యమాలు చేసిన ఎకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య నాయకులు కౌశిక్,ఆదిత్య,సాత్విక్,నిఖిల్,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల్ నగర్ పార్క్‌లో రూ.6 లక్షల జిమ్ పరికరాల ప్రారంభం...



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఆగస్టు 12 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ డివిజన్ లోని వేణుగోపాల్ నగర్ కాలనీ పార్క్‌లో రూ.6 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆధునిక జిమ్ పరికరాలను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, కాలనీవాసులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పౌరులు ఆరోగ్యవంతంగా, ఉత్సాహంగా ఉండేందుకు పార్కులు, జిమ్ పరికరాలు వంటి సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలి. ప్రతి కాలనీలో ఇలాంటి సదుపాయాలు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తాను అని అన్నారు.కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ అసిస్టెంట్ ఇంజనీర్ వరుణ్ దేవ్, స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, కాలనీవాసులు హిమాన్షు శేఖర్ సాహు, ఎల్. గోపాల్, ప్రభ, సరిత రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తోట నరేందర్ రెడ్డి, డోలి రమేష్, మేకల రాము యాదవ్, శరణగిరి, యాదగిరి గౌడ్, హేమంత్ పవన్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, మహమ్మద్ జావిద్, అరుణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మృతిచెందిన యువకుడి కుటుంబానికి సీఎం సహాయనిధి చెక్కు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఆగస్టు 12 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మల్కాజ్గిరి నియోజకవర్గ అల్వాల్ సర్కిల్‌లోని 133వ డివిజన్ మచ్చ బొల్లారం చెందిన ఖదీర్ పాన్ షాప్ యజమాని కుమారుడు గౌసుద్దీన్ (17) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి దుర్మరణం చెందాడు. దీనితో బాధిత కుటుంబానికి సీఎం సహాయనిధి నుంచి ఆర్థిక సాయం అందజేశారు. బీఆర్ఎస్ నాయకుడు మహమ్మద్ జావిద్ చొరవతో, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఖదీర్ కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ఖదీర్ మాట్లాడుతూ,మా కుటుంబానికి ఈ కష్ట సమయంలో సహాయం అందేలా కృషి చేసిన మహమ్మద్ జావిద్ కి ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ జావిద్, డోలి రమేష్, మహేష్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం డివిజన్‌లో మానస సరోవర్, కమలాలయ ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పర్యటన ...



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఆగస్టు 12 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ సర్కిల్ లోని వెంకటాపురం డివిజన్ మానస సరోవర్ అపార్ట్మెంట్స్ మరియు కమలాలయ ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో వర్షపు నీరు చేరి ఏర్పడిన సమస్యలను పరిశీలించేందుకు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి, హైడ్రా అధికారులు, స్థానిక కార్పొరేటర్, కాలనీవాసులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.మానస సరోవర్ విల్లాస్, వాసవి గ్రాండ్ విస్టా, ఎలిగెంట్ క్లా అపార్ట్మెంట్లలో ఎగువ ప్రాంతాల నుండి నీరు ప్రవహించి సెల్లార్ మరియు లోతట్టు ప్రదేశాల్లో నిల్వ ఉండడం వల్ల నివాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే అధికారులకు పంపు అవుట్‌లెట్ ఏర్పాటు చేయడం, స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ నిర్మించడం, సర్ప్లస్ వాటర్ కోసం క్యాచ్‌పిట్‌లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు.కమలాలయ ఎన్‌క్లేవ్‌లో కూడా లోతట్టు ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండి సమస్యగా మారిందని, ఈ ప్రాంతం కంటోన్మెంట్, కూకట్ పల్లి, మల్కాజ్గిరి నియోజకవర్గాల సరిహద్దులో ఉండటం వల్ల సమస్య మరింత క్లిష్టతరం అవుతోందని ఆయన గుర్తించారు. ఇక్కడ బాక్స్ డ్రెయిన్‌ను తాత్కాలికంగా పొడిగించి, వర్షపు నీరు సులభంగా డ్రైనేజీలోకి వెళ్లేలా స్ట్రామ్ వాటర్ డ్రెయినేజ్ నిర్మించాలని సూచించారు.పర్యటనలో జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ సునీల్, డీజీఎం సాంబయ్య, మేనేజర్ రమేష్, ఇంజనీరింగ్ అధికారులు డీఈ ప్రశాంతి, ఏఈ ఝాన్సీ, కంటోన్మెంట్ ఏఈ రాజేశ్వర్, హైడ్రా అధికారులు చంద్రశేఖర్, మునిరత్నం, స్థానిక కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్, అపార్ట్మెంట్ వాసులు మనీష్, యుగంధర్, వినోద్, అశోక్, రాజ్‌కుమార్ రెడ్డి, అవధాని శర్మ, సూర్జిత్ సింగ్, అనిల్, హిమాన్షు, రమేష్ శర్మ, తిరుమలరావు, బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్, మోసిన్, సురేష్, జమధర్, ముత్యాలు, సోమయ్య, అరవింద్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవెయ్యాలి



**గంభీరావుపేట. ఆగస్టు 12 మనవార్త ప్రతినిధి...**

భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో ఎందరో మహానుభావులను అమరులైన వారిని స్మరించుకుంటూ నేటి భావితరాలకు వారి యొక్క త్యాగాలను గుర్తు చేస్తూ జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని 79వ స్వతంత్ర దినోత్సవాన్ని ప్రపంచానికి మన దేశ శక్తిని చాటిన సైనికుల వీరత్వానికి ప్రతీకగా నిలిచిన ఆపరేషన్ సింధూర విజయం పట్ల గర్వంతో ప్రతి ఇంటిపై జాతీయ జెండాతో దేశభక్తిని చాటుకుందాం అని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ కొక్కు దేవేందర్ యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ ప్రధాన కార్యదర్శి మలేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ ఉపాధ్యక్షులు నర్సింలు కోశాధికారి నాగరాజుగౌడ్ మండల కన్వీనర్ సత్యనారాయణ గంట అశోక్ పత్తి స్వామి కల్వకుంట్ల కిషన్ రావు ఆంజనేయులు స్వామి మహేష్ యాదవ్ సర్వోత్తమ్ దేవేందర్ యాదవ్ భాష వేణి రవీందర్ కొమిరిశెట్టి రాజు ఎల్లం నర్సింలు రాజు శ్రీధర్ గౌడ్ శ్రీనివాస్ చారి నరేష్ సంతోష్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆశాదీపం ఎర్ర సత్యం...



**– బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మోడల శ్రీనివాస్ సాగర్...**

**దేవరకద్ర,ఆగస్టు12(మన వార్త ప్రతినిధి)** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,పేద ప్రజల ఆరాధ్య దైవం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి వెూడల శ్రీనివాన్ సాగర్ అన్నారు.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ,బీసీ బిడ్డ ఎర్ర సత్యం 30 వర్ధంతి సందర్భంగా వివిధ బిసి కుల సంఘ నాయకులు మరియు విద్యార్థి సంఘ నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నిరంతర పోరాడుతూ,అన్ని వర్గాలకు సమ న్యాయం పాటిస్తూ ముందుకు పోయిన వ్యక్తి ఎర్ర సత్యమన్న అని కొనియాడారు. ప్రజల అభ్యున్నతి కొరకు తన చివరి శ్వాస వరకు పోరాడిన గొప్ప వ్యక్తి అని న్యాయం కోసం, ధర్మం కోసం చివరి వరకు నిలిచిన ఎర్ర సత్యం ను ఎప్పటికీ మర్చిపోలేమన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్,కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం,పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి



**–సమీక్ష సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆదేశం....**

**శంకరపట్నం:ఆగస్ట్12 (మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనుల పురోగతిపై నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన ఎంపీడీవోలు,హౌసింగ్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలాల వారీగా ఇందిరమ్మ ఇంటి పథకం అమలు,ఇళ్ల నిర్మాణాల ప్రగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ,, నియోజకవర్గంలో ఇందిమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఇందుకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులంతా వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా చూడాలన్నారు.ఇప్పటి వరకు నిర్మాణాలు చేపట్టని వారి ఇళ్లను రద్దు చేసి ఇతరులకు ఇవ్వాలన్నారు.గృహనిర్మాణ సంస్థ అధికారులు,ఎంపీడీవోలు సమన్వయంతో ఇళ్ల నిర్మాణాల ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ లబ్ధిదారులకు తగు సూచనలు చేయాలన్నారు.బిల్లుల చెల్లింపుల్లో ఆలస్యం జరగకుండా చూసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు.ఈ సమావేశంలో ఎంపీడీవోలు వీవీ వరలక్ష్మి(మానకొండూర్), జి.కృష్ణప్రసాద్ (శంకరపట్నం), వి.సురేందర్ (తిమ్మాపూర్), డి.శ్రీనివాస్ (గన్నేరువరం), కె.ప్రవీణ్(బెజ్జంకి), వై.శశికళ(ఇల్లంతకుంట)తో పాటు ఆయా మండలాల హౌసింగ్ ఏఈలు,అధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభావంతులు :కితాబిచ్చిన కలెక్టర్



**నిజాంపేట ఆగష్టు 12 (మన వార్త ప్రతినిధి నరేందర్)** వర్షకాలం సీజనల్ వ్యాధులు వ్యాప్తిచెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించినట్లయితే ప్రాణాంతకరమైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధులు దరి చేరవని మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. నిజాంపేట మండల కేంద్రంతో పాటు కల్వకుంట గ్రామంలో అంగన్వాడి సెంటర్లు, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, పలు రికార్డులను పరిశీలించి విద్యార్థులకు విద్యాబోధన ఎలా అందిస్తున్నారో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలోని పశువైద్యశాల, ఎంపీడీవో కార్యాలయం, ప్రాథమిక పాఠశాల, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పనులను ఆయన పరిశీలించారు, పశువైద్యశాలలో బ్లూ టంగ్ వ్యాధి నివారణకి చెట్టికాల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు వ్యాక్సినేషన్ సంబంధించిన రిజిస్టర్లు నమోదు వివరాలను తనిఖీ చేశారు, వర్షాకాలంలో వ్యాధులు విస్తరించే ప్రమాదం ఎక్కువగా ఉండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులకు సూచించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుంటలో సబ్ సెంటర్ ప్రైమరీ, అంగన్వాడి సెంటర్ ను సందర్శించామన్నారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు చదువులో మంచి ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. అంగన్వాడి సెంటర్ లో పౌష్టికాహార లోపం ఒకరే ఉన్నారని వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అంగన్వాడి నిర్వాహకులకు సూచించారు. అలాగే గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. మొదటి విడత లక్ష రూపాయలు వారి అకౌంట్లో జమకు అవుతున్నాయని త్వరతగతిన ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నట్లయితే విడుతలవారీగా వారి అకౌంట్లో డబ్బులు జమవుతాయని తెలిపారు. గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని చేపట్టాలని ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించినట్లయితే ప్రాణాంతకమైన వ్యాధులు దరిచేరవన్నారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, ఎంపీఓ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి కవిత, వెంకట నరసింహారెడ్డి, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్



**నార్సింగి ఆగష్టు12(మన వార్త ప్రతినిధి నరేందర్)** నార్సింగి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ హరి ప్రసాద్, డాక్టర్ నవ్యశ్రీ తో పాటు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి రికార్డులను, వైద్యం కోసం వచ్చే అవుట్ పేషెంట్ రికార్డులను, ల్యాబ్ రికార్డులను, టీబీ ప్రోగ్రాం ను పరిశీలించారు. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరిగేలా సిబ్బంది చొరవ చూపాలన్నారు. బాధలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రేమతో ఉత్తమంగా సేవలు అందించాలన్నారు. టీబీ నిర్మూలనకు సూచనల మేరకు సిబ్బంది ప్రత్యేక కృషి, చొరవ చూపాలని సూచించారు. ఆరోగ్య కేంద్ర సిబ్బంది పని తీరు, పరిశుభ్రత పై ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీ రాం సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ రవి కుమార్, డాక్టర్ వైశాలి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.


## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**–మహాత్మ జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ....**

**వేములవాడ , ఆగష్టు 12 (మన వార్త ప్రతినిధి నందు రావు)** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ గర్ల్స్ విద్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్ స్టోర్ రూమ్ లలో తిరిగి, స్వయంగా గరిటతో వంటకాలను కలిపి వాటి నాణ్యతను, ల్యాబ్, లైబ్రరీ, ఆట స్థలమును పరిశీలించారు. విద్యార్థులతో హాస్టల్ వసతులు నాణ్యమైన భోజనం పెడుతున్నారా, విద్యార్థులను సౌకర్యాలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యాలయంలోని 9,10, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఫిజిక్స్, మ్యాథ్స్ ఎకనామిక్స్, ఇంగ్లీష్ పాఠాలను బోధించి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. కొందరు టీచర్లు విద్యార్థులకు సక్రమంగా పాఠాలు బోధించలేకపోవడం గమనించి, వారికి సూచనలు చేసి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. క్లాస్ రూమ్ కి వెళ్లే ఉపాధ్యాయులు ముందుగా సంబంధిత సబ్జెక్టు పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులకు సక్రమంగా పాఠాలు బోధించాలని ఆదేశించారు. దీంతో విద్యార్థులకు సబ్జెక్ట్ పై పూర్తి స్థాయిలో పట్టు వస్తుందని తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. పాఠశాలకు అవసరమైన 30 బెంచీలను ఇతర విద్యాలయాల నుండి తెప్పించవలసిందిగా, ప్రతినిత్యం విద్యాధికారి తనిఖీలు నిర్వహించవలసిందిగా డి.ఈ.ఓ ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్యామల, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## చాయ్ ముచ్చట్లు హొటల్ ను ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లి రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఆగస్టు 12 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ పరిధిలోని వెంకటాపురంలో "చాయ్ ముచ్చట్లు" హొటల్ కొత్త బ్రాంచ్‌ను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి స్థానిక ప్రజలు, యువత, వ్యాపారవేత్తలు పెద్ద ఎత్తున హాజరై ఉత్సాహభరిత వాతావరణం నెలకొల్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రాంతంలో వ్యాపార, ఉపాధి అవకాశాలను పెంపొందించే ప్రతి ప్రయత్నానికి నేను అండగా ఉంటాను. యువత ఉత్సాహంతో ముందుకు వచ్చి, సృజనాత్మకమైన వ్యాపారాలను ప్రారంభిస్తే, సమాజ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుంది" అని అన్నారు. కార్యక్రమంలో నంధికంటి శ్రీధర్, కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్, డోలీ రమేష్, పవన్, శ్రీనివాస్, సతీష్, ప్రశాంత్, రేవంత్, శరణగిరి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.దుకాణ యజమాని గంగాధరి ప్రవీణ్ మాట్లాడుతూ,మా 'చాయ్ ముచ్చట్లు' హొటల్లో నాణ్యమైన టీ, కాఫీతో పాటు కస్టమర్లకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పిస్తున్నాం. స్థానిక ప్రజల ఆదరణతో మరిన్ని బ్రాంచ్‌లు ప్రారంభించడం మా లక్ష్యం అని తెలిపారు. ప్రారంభోత్సవంలో అతిథులు దుకాణం లోపలి సౌకర్యాలు, ప్రత్యేకంగా రూపొందించిన టీ కౌంటర్, కస్టమర్ల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యవంతమైన సీటింగ్ ఏరియాలను పరిశీలించారు. యువత, కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వచ్చిన సందర్శకులు ప్రత్యేక రుచుల టీ, కాఫీలను ఆస్వాదించారు.స్థానికులు మాట్లాడుతూ, వెంకటాపురంలో ఇలాంటి ఆహ్లాదకరమైన టీ స్పాట్ రావడం ఆనందకరం. ఇది మన కాలనీకి ఒక కొత్త ఆకర్షణ అవుతుంది అని అభిప్రాయంహొవ్యక్తం చేశారు.

### జయశంకర్ సార్ స్ఫూర్తితో రాష్ట్ర సాధనలా,స్థానికం నుండి పార్లమెంట్ దాక రిజర్వేషన్ల

## అమలుతో పాటుగా బీసీలకు రాజ్యాధికారంకై ఉద్యమిస్తాం



**–పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు ఉమ్మడి జిల్లా బీసీసాధికారత సంఘం......**

**వేములవాడ , ఆగస్టు 12 (మన వార్త ప్రతినిధి నందు రావు)** స్థానిక సంస్థలకు మూడు నెలల్లో ఎన్నికలు జరపాలని ,రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించడంతో,కోర్టు విధించిన గడువు సమీపిస్తుండడం,కేంద్ర ప్రభుత్వం 4 మసాల నుండి 42 శాతం బీసీ రిజర్వేషన్లకు ఆవెూదం తెలుపకపోవడంతో,పంచాయతీరాజ్ చట్టం 2018 నీ సవరిస్తూ,గవర్నర్ ఆమోధంకై ప్రభుత్వం పంపిన ఆర్డినెన్స్ ను గవర్నర్ న్యాయసలహా కోసం కేంద్ర హెూం శాఖకు పంపించడం,అట్టి బిల్లు కూడ కేంద్రంలో పెండింగ్లో ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం చేసేది లేక ,రిజర్వేషన్లపై చేతులెత్తి ,కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటుందన్న అభిప్రాయానికి వస్తున్నట్లు కాంగ్రెస్ నేతల ప్రకటనల ద్వార తెలుస్తుందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.ఎన్నికల్లో బీసీలకు చేసిన వాగ్దానాలను తప్పనిసరిగా నెరవేర్చాలని,తమిళనాడులో 69 శాతం చట్టబద్ధంగా,శాస్త్రీయంగా రిజర్వేషన్ల ఆమోదం పొందేవరకు తొమ్మిది సం!!స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుపలేదని ,రిజర్వేషన్లు సాధించే వరకు జయలలిత డిల్లీలో మఖాం వేసి రిజర్వేషన్లు సాధించిన పిదపనే కొత్త రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు జరిపారని నరేందర్ గుర్తు చేశారు.తమిళనాడు తరహాలో సిఎం , మద్దతిచ్చే పార్టీలతో,బీసీ మేధావులతో,సామాజికవేత్తలతో,న్యాయనిపుణులతో,డిల్లీలో మఖాం పెట్టి చట్టబద్ధంగా , శాస్త్రీయంగా రిజర్వేషన్లను సాధించేవరకు ఢిల్లీలోనే ఉండాలని,రిజర్వేషన్లను సాధించిన తదుపరే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించారని,అప్పటి వరకు ఎన్నికల నిర్వహణకు కోర్టుల ద్వార మరింత గడువు తీసుకొని, రిజర్వేషన్ల సాధనకై మరింత కృషి చేయాలని,తొందరపడి చట్టబద్ధమైన,శాస్త్రీయమైన రిజర్వేషన్లు లేకుండా,పార్టీల పరంగా రిజర్వేషన్లతో ఎన్నికలు జరపవద్దని సిఎం కి పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు. చట్టబద్ధమైన ,శాస్త్రీయమైన రిజర్వేషన్లు లేకుండా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే,జయశంకర్ సార్ స్ఫూర్తితో,తెలంగాణ రాష్ట్ర సాధనలా,మరో బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుందని నరేందర్ అన్నారు.

## వేములవాడ శ్రీ భీమేశ్వరాలయంలో 100వ మంగళవారం వైభవంగా హనుమాన్ చాలీసా పారాయణం..



**వేములవాడ , ఆగస్టు 12 (మన వార్త ప్రతినిధి నందు రావు)** వేములవాడ పట్టణంలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వరాలయంలో, ప్రతీ మంగళవారం హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరుగుచున్న హనుమాన్ చాలీసా పారాయణం, నేటితో 100వ మంగళవారం కు చేరినందున, నిర్వాహకులు అత్యంత శోభాయమానంగా సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా రాజన్న ఆలయం ముందు నుండి భీమేశ్వరాలయం వరకు నగర సంకీర్తన నిర్వహించి, అనంతరం శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు మరియు భక్తులు, "ప్రతి మంగళవారం ఇక్కడ జరుగుతున్న పారాయణంలో భాగస్వాములవుతున్నాం" అని హర్షం వ్యక్తంచేశారు.

# 300 మీటర్ల జాతీయ జెండాతో భారీ తిరంగి ర్యాలీ...



**నార్సింగి ఆగష్టు 12 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
భారతదేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి చాటి చెప్పే విధంగా భారతీయులంతా తిరంగా యాత్రలో పాల్గొనాలని బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు నార్సింగి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు షిర్న చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 300 మీటర్ల జాతీయ జెండాతో భారీ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ 300 మీటర్ల మువ్వెన్నల జెండా పట్టుకున్న విద్యార్థినీ, విద్యార్థులు జాతీయ గీతాలు ఆలపిస్తూ పట్టణ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. మూడు రంగుల భారీ జెండా తో పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులు, పట్టణ వాసులు, నాయకులతో ర్యాలీ ఎంతో ఆకర్షణగా నిలిచింది. ర్యాలీ లో ముఖ్య అతిథులుగా మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ తిరంగా యాత్రలో కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అన్ని వర్గాల వారు ర్యాలీలో పాల్గొనాలని, భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పాలని పిలుపు నిచ్చారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత ప్రధాని నరేంద్ర మోడీ భారతీయుల సత్తాను ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్య పాల్ రెడ్డి, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు లింగా రెడ్డి, దుబ్బాక అసెంబ్లీ కో కన్వీనర్ చిలకమర్రిగోవింద్, బీజేపీ మండల అధ్యక్షుడు శిర్న చంద్ర శేఖర్, పట్టణ అధ్యక్షుడు నర్సింలు, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, శ్రీనివాస్, కిసాన్ మోర్చా నాయకులు హరిబాబు, రమేష్, మండల ఉపాధ్యక్షులు రాకేష్ ప్రశాంత్, నర్సింలు, కోశాధికారి గురు పాదం, నరేష్, రమేష్, స్వామి, లక్ష్మణ్, దుర్గేష్, స్వామి గౌడ్, రాములు, ఆంజనేయులు, శంకర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి బస్టాండ్ లో తనిఖీలు చేపట్టిన బాంబు డాగ్ స్క్వాడ్ బృందం...



**నార్సింగి ఆగష్టు 12 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల శాంతి భద్రత ఏర్పాట్లలో భాగంగా నార్సింగి మండల కేంద్రంలో మెదక్ బాంబు స్క్వాడ్ ప్రత్యేక టీమ్ పోలీసు శునకాలతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది తో పాటు జాతీయ రహదారి 44 పై నిలిపిన వాహనాల తో పాటు బస్ స్టాప్, పరిసర ప్రాంతాల దుకాణ సముదాయాలను తనిఖీ చేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సురక్షితమైన సంతోషకర వాతావరణంలో ప్రజలు వేడుకలు జరుపు కోవడానికి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని స్క్వాడ్ సిబ్బంది తెలిపారు. శాంతి పరిరక్షణ కోసం ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అనుమానాస్పద వస్తువులు, వాహనాలు, వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని స్థానిక ఎస్ఐ బీమరి సృజన ఈ సందర్భంగా ప్రజలను కోరారు.నవతెలంగాణ – నార్సింగి : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల శాంతి భద్రత ఏర్పాట్లలో భాగంగా మండల కేంద్రంలో మెదక్ బాంబు స్క్వాడ్ ప్రత్యేక టీమ్ పోలీసు శునకాలతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది తో పాటు జాతీయ రహదారి 44 పై నిలిపిన వాహనాల తో పాటు బస్ స్టాప్, పరిసర ప్రాంతాల దుకాణ సముదాయాలను తనిఖీ చేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సురక్షితమైన సంతోషకర వాతావరణంలో ప్రజలు వేడుకలు జరుపు కోవడానికి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని స్క్వాడ్ సిబ్బంది తెలిపారు. శాంతి పరిరక్షణ కోసం ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అనుమానాస్పద వస్తువులు, వాహనాలు, వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని స్థానిక ఎస్ఐ బీమరి సృజన ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బాంబు డాగ్ స్క్వాడ్ బృందం సభ్యులు హెడ్ కానిస్టేబుల్ రవీందర్, కానిస్టేబుల్ లు సిద్ధిరాములు, దుర్గాప్రసాద్, రాజేష్, శ్రావణ్ కుమార్, మురళి, తదితరులు పాల్గొన్నారు

# మచ్చ బొల్లారం ఆర్ పిలు ఎమ్మెల్యేకు రాఖీలు కట్టారు




**మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా, ఆగస్టు 12 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ సర్కిల్ లోని మచ్చ బొల్లారం డివిజన్‌కు చెందిన రిసోర్స్ పర్సన్లు (ఆర్‌పీలు) రాఖీ పండుగ సందర్భంగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా మహిళలు కూడా పాల్గొని సౌభ్రాతృభావాన్ని వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి రాఖీ కట్టిన ఆర్పిలు, మహిళలను అభినందిస్తూ, సోదర సోదరీమణుల అనుబంధం సమాజానికి ఒక గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మహిళల అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# త్వరలో వైశ్య భవన్ ప్రజలకు అందుబాటులో: ఎన్ సీ రాజమౌళి




**గజ్వేల్ ఆగస్టు 12( మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్ లో నిర్మాణం పూర్తి కావస్తున్న ఆర్యవైశ్య భవనం ( శ్రీ వాసవి కన్వెన్షన్ ) త్వరలో ప్రజలకు అందుబాటులోకి వస్తుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆర్యవైశ్య నాయకులతో కలిసి ఎన్ సీ రాజమౌళి మాట్లాడుతూ గత ప్రభుత్వం కేసీఆర్ ఆశీస్సులతో మాజీ మంత్రి హరీష్ రావు చొరవతో వైశ్యులందరి సహకారంతో అద్భుతమైన కన్వెన్షన్ హాల్ ని ప్రైవేట్ ఫంక్షన్ హాల్స్ కి దీటుగా నిర్మాణం చేసుకోవడం జరిగింది అని,త్వరలో ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు అఅనంతరం ఆర్యవైశ్య నాయకులు మాట్లాడుతూ గజ్వేల్ వైశ్య జాతి చరిత్రలో నిలిచిపోయేవిదంగా అద్భుతమైన ఫంక్షన్ హాల్ నిర్మాణం జరిగేవిధంగా ప్రతి విషయంలో తానే స్వయంగా దగ్గర ఉండి వైష్యులందరిని ఒక్కతాటిపై నడిపించి . ఈ కార్యక్రమంలో కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి,గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ నంగునూరి సత్యనారాయణ, ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ అత్తెల్లి లక్ష్మయ్య,ఏ ఏం సీ డైరెక్టర్ మహంకాళి శ్రీనివాస్, నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్, అయ్యప్ప దేవాలయం కమిటీ చైర్మన్ ఎర్రం శ్రీనివాస్, తోట బిక్షపతి,సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, ఉప్పల కృష్ణమూర్తి,కాశీనాథ్, దుబకుంట లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

# ఇండియా కూటమి పార్లమెంట్ సభ్యుల అరెస్టు అప్రజాస్వామికం..




**జమ్మికుంట, ఆగస్టు 12( మన వార్త ప్రతినిధి):**
దేశ రాజధాని ఢిల్లీలో ఇండియా కూటమి పార్లమెంట్ సభ్యులపై ఎన్డీఏ సర్కార్ వ్యవహరించిన తీరును జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు తప్పుపట్టారు. జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంబాల రాజు మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న ఓట్ల చోరీపై అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు మల్లికార్జున కర్గే, పార్లమెంటరీ పక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత ప్రియాంక గాంధీ తో పాటు విపక్ష పార్లమెంట్ సభ్యులు ప్రశ్నిస్తే అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఓట్ల గల్లంతుపై కేంద్ర ఎలక్షన్ కమిషన్ వాస్తవాలు చెప్పాలని ప్రజల పక్షాన నిలబడడానికి ర్యాలీ నిర్వహిస్తే పోలీస్ బలగాలతో అడ్డుకోవడం అన్యాయం అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కాలనుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం దేశమైన భారత్ లో ఓటే ప్రధాన ఆయుధం అన్నారు. అలాంటి ఓటును ధన దాహంతో కేంద్రంతో కుమ్మక్కైన ఎలక్షన్ కమిషన్ కర్ణాటకలోని ఓ పార్లమెంట్ పరిధిలో లక్ష ఓట్లను బీహార్ రాష్ట్రంలో 58 వేల ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమేనన్నారు. అధికారం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ సర్కార్ ఎంతటి దిగజారుడు రాజకీయాలైన చేస్తుందనడానికి ఇది నిదర్శనమన్నారు.కేంద్రం ఒత్తిళ్లకు తలోగ్గి ఎన్నికల కమిషన్ ఇష్టానుసారంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. ఈ ఓట్ల చోరీకి నిరసనగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత పార్లమెంటరీ పక్ష నేత రాహుల్ గాంధీ దేశవ్యాప్త ఉద్యమానికి పిలుపునిచ్చారని ఆయన గుర్తు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలనుకుంటే 9650003420 నంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేనా రమేష్, కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి, యువజన కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు రామిడి సూర్యతేజారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్లో తనిఖీలు చేపట్టిన బాంబు స్క్వాడ్ ,డాగ్ స్క్వాడ్, బృందాలు...




**చిన్న శంకరం పేట ఆగష్టు 12(మన వార్త ప్రతినిధి నరేందర్)**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల శాంతి భద్రత ఏర్పాట్లలో భాగంగా చిన్న శంకరంపేట మండలంలోని మిర్జాపల్లి రైల్వే స్టేషన్లో మెదక్ బాంబు స్క్వాడ్ ప్రత్యేక టీమ్ పోలీసు శునకాలతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది తో పాటు తనిఖీ చేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సురక్షితమైన సంతోషకర వాతావరణంలో ప్రజలు వేడుకలు జరుపు కోవడానికి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని బాంబు, డాగ్ స్క్వాడ్ సిబ్బంది తెలిపారు. రైల్వే స్టేషన్ లోని ప్రయాణికుల వద్ద ఉన్న లగేజీ బ్యాగులతో పాటు రైల్వే స్టేషన్లో తనిఖీలు చేపట్టారు, శాంతి పరిరక్షణ కోసం ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అనుమానాస్పద వస్తువులు, వాహనాలు, వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని స్థానిక ఎస్ఐ నారాయణ గౌడ్ ఈ సందర్భంగా ప్రజలను కోరారు. స్థానిక హెడ్ కానిస్టేబుల్ నరసింహారావు, కానిస్టేబుల్ శ్యామ్ తో పాటు బాంబ్ స్క్వాడ్ డాగ్ స్క్వాడ్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రవీందర్, కానిస్టేబుల్ సిద్ధిరాములు, దుర్గాప్రసాద్, రాజేష్, శ్రావణ్ కుమార్, తో పాటు తదితరులు పాల్గొన్నారు

# భీమేశ్వరాలయంలో ఘనంగా మహాలింగార్చన



**వేములవాడ ఆగస్టు 12 మన వార్త ప్రతినిధి**
వేములవాడ శ్రీ భీమేశ్వరస్వామి అలయంలో సోమవారం రాత్రి మహాలింగార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ అలయమైన శ్రీ భీమేశ్వర ఆలయ సన్నిధిలో మహాలింగార్చన పూజా కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా జరిపించారు. ముందుగా 365 జ్యోతులను లింగాకారంలో వెలిగించి విశేష పూజలు గావించారు. స్వామివారిని ప్రత్యేక పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. స్వామివారికి విశేషహొపూజలు చేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మత్స్యకార సంఘం సభ్యులు



**పెబ్బేరు.ఆగస్టు12 (మన వార్త ప్రతినిధి)**
పెబ్బేరు మండలం శాఖాపురం గ్రామ మత్స్యకార సహకార సంఘం సభ్యులు మృతుని కుటుంబానికి ఆర్థిక సహకారం అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. పెబ్బేరు మండలం శాఖాపురం గ్రామంలో తెలుగు సాయన్న అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం గ్రామంలోని మత్స్యకార సంఘం సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం అధ్యక్షులు సంద చెన్నయ్య,కార్యదర్శి కథల్,తెలుగు చంద్రన్న,తెలుగు కురుమన్న,పుట్ట కురుమన్న,సాయన్న,పుట్ట ఉషన్న,జక్కుల వెంకటయ్య,తెలుగు సాయిలు,తెలుగు నారాయణ,పెద్ద కృష్ణయ్య,మద్దన్న,మాసన్న తదితరులు పాల్గొన్నారు

# నేర నియంత్రణలో బాగంగా కార్డెన్ అండ్ సెర్చ్...



**-అనుమానిత వ్యక్తుల సమాచారం సమీప పోలీస్ స్టేషన్ కు అందించాలి....**

**మెదక్ ఆగష్టు 12 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు మెదక్ టౌన్ పట్టణంలోని పిల్లికోటల్ లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఈ రోజు ఉదయం మెదక్ డీఎస్పీ ఆధ్వర్యంలో ఇద్దరు సీఐలు 8 యస్.ఐలు 97 సిబ్బందితో మొత్తం కలిపి 108 మంది పోలీస్ సిబ్బందితో దాదాపు 500 డబల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో సోదాలు నిర్వహించగా సరియైన పత్రాలు లేని మొత్తం 150 వాహనాలు పట్టుబడగా, వీటిలో 134 ద్వి చక్ర వాహనాలు,13 త్రీ చక్ర వాహనాలు,2 కార్స్, 1ట్రాలీ వెహికల్ ను అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డియస్పి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా ముందస్తు నేర నియంత్రణ చర్యల్లో భాగంగా కమ్యూనిటి కాంటాక్టు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దీనిలో భాగంగా ఈ రోజు మెదక్ టౌన్ పట్టణంలోని పిల్లికోటల్ లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. కాలనీల్లో,ఇంటి ప్రదేశాల్లో అనుమానితంగా ఎవరైనా కనబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు. కొత్తగా ఇండ్లకు వచ్చే వారి పూర్తి వివరాలు తెలుసుకున్నాకే ఇవ్వాలని సూచించారు. అదేవిదంగా ఆక్కడ ఉన్న ప్రజలకు సైబర్ క్రైమ్స్ పైన అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డిజిటల్ అరెస్ట్, ఫైల్స్ వంటి వాటితో అప్రమత్తతో వ్యవరించాలని ఆశ పడి యువత మోసం పోవద్దు అని అన్నారు. నేర రహిత పట్టణంగా తీర్చి దిద్దడంతోపాటు ప్రజలకు శాంతిభద్రతలు కల్పించాలని గంజాయి తదితర మాదకద్రవ్యాలను నిలువరించడం కోసం కృషీ చేస్తున్నామని తెలిపారు. ఎక్కడైన మాదక ద్రవ్యలు సేవిస్తున్నట్లు,విక్రయించినట్లు, కానీ రవాణా చేస్తున్నట్లు కానీ తెలిస్తే డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా,నేర నియంత్రణకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్ మరియు ఆర్ ఐ రామ కృష్ణ,తో పాటు 8 మంది ఎసై లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రసత్యం ఆశయసాధనకు బీసీ పొలిటికల్ జేఏసీ కృషి చేస్తుంది..



**-బీసి పొలిటికల్ జేఏసి రాష్ట్ర కన్వీనర్ రాచాల యుగంధర్ గౌడ్....**

**పెబ్బేరు. ఆగస్టు 12 (మన వార్త ప్రతినిధి)**

పేద ప్రజల ఆశాజ్యోతి బడుగు బలహీనలకు అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే సత్యం ఆశయ సాధనలో బీసి పొలిటికల్ జేఏసీ నడుస్తుందని బీసి పొలిటికల్ జేఏసి రాష్ట్ర కన్వీనర్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన 30వ వర్ధంతి సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో ఎర్రసత్యం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాచాల యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ... బిసి వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే ఎర్రసత్యం ఎదుగుదలను చూసి ఓర్వలేని కొందరు అగ్రవర్ణ నాయకులు అతని మరణానికి కారణం అయ్యారని అన్నారు. బీసీలను ఐక్యంగా చేసి బీసి సమాజాన్ని స్థాపించే వరకు బీసి పొలిటికల్ జేఏసీ పోరాడుతుందని ఎర్రసత్యం అడుగుజాడల్లో నడుస్తుందని పేదల అభ్యున్నతి కోసం పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. పెబ్బేరు చౌరస్తాలో ఎర్రసత్యం విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో బీసి పొలిటికల్ జేఏసీ ప్రధాన కార్యదర్శి వజాగౌని వెంకటయ్య గౌడ్, దేవర శివ, జితేందర్ గౌడ్, అంజన్న యాదవ్, రాఘవేందర్ గౌడ్, రామన్ గౌడ్, జనార్దన్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో మరోసారి నాగుపాము కలకలం



**వేములవాడ ఆగస్టు 12 మన వార్త ప్రతినిధి**

వేములవాడ రాజన్న ఆలయ వసతి గదుల సముదాయం (పార్వతిపురం) లో సోమవారం భారీ నాగుపాము కనిపించడంతో భక్తులు భయభ్రాంతులకు గురయ్యారు. స్థానికులు వెంటనే స్నేక్ క్యాచర్ జగదీష్కు సమాచారం అందించారు. గంట పాటు శ్రమించి నాగుపామును ఆయన పట్టుకున్నారు. ఆలయ ప్రాంగణంలో పాముల బెడద లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, స్నేక్ క్యాచర్ను నియమించాలని భక్తులు కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలసిన రాష్ట్రప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**-పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వినతి....**

**వేములవాడ , ఆగస్టు 12 (మన వార్త ప్రతినిధి నందు రావు)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హైదరాబాద్ లోని వారి నివాసంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించవలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు. చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణానికి మరిన్ని నిధులు మంజూరు చేయండి, చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణానికి ఇప్పటికే అటవి శాఖ అనుమతులు వచ్చి ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి 7 కోట్ల పైచిలుకు నిధులు కేటాయించిందని, రోడ్డు నిర్మాణం పూర్తవడానికి మరో 10 కోట్ల అవసరం ఉందని కావున సంబంధిత పూర్తిస్థాయిలో నిధులను మంజూరు చేయవలసిందిగా ముఖ్యమంత్రి ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు. గతంలో చందుర్తి మోత్కరావుపేట రోడ్డును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించారని గుర్తు చేశారు. చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణం పూర్తయితే రాకపోకలకు ప్రజలకు సౌలభ్యంగా ఉంటుందని తెలిపారు. మూల వాగు, పెంటి వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించండి, కోనరావుపేట మండల పరిధిలోని మూలవాగు పెంటివాగులపై బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు కేటాయించవలసిందిగా కోరారు. మూల వాగు, పెంటి వాగు పై ప్రత్యేకంగా ఈ గ్రామాల మధ్య బ్రిడ్జిల నిర్మాణానికి దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. బావుసాయిపేట-వెంకట్రావుపేట గ్రామాల మధ్య, మామిడిపెల్లి-నిజామాబాద్ గ్రామాల మధ్య, వట్టిమల్ల-నిమ్మపెల్లి ,వెంకట్రావుపేట -కొండాపూర్ గ్రామాలలో బ్రిడ్జిల నిర్మాణాన్ని చేయవలసిందిగా ముఖ్యమంత్రి ని కోరగా హెచ్ ఏ ఎం స్కీములో సంబంధిత బ్రిడ్జిల్లా నిర్మాణం చేపడతానని ముఖ్యమంత్రి హామీహాఇచ్చారు

## విశ్వ హిందూ పరిషత్ బిజెపి నాయకులు అరెస్ట్...




**చిన్నశంకరంపేట ఆగస్టు 12(మన వార్త ప్రతినిధి నరేందర్)** బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం చిన్నశంకరంపేట నుండి విశ్వహిందూ పరిషత్ బిజెపి నాయకులు హైదరాబాదులో నేను పెద్దమ్మ దేవాలయం లో కుంకుమార్చన కార్యక్రమానికి వెళ్లకుండా బీజేపీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా పోలీసులు అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ఆరోపించారు., అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలకు వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్యను బిజెపి అనుబంధ సంఘాల నాయకులు ఖండించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ జిల్లా కార్యదర్శి శ్యామ్, కార్యవర్గ సభ్యులు సురేష్ గౌడ్, నరేందర్ రెడ్డి,లు తదితరులు పాల్గొన్నారు,

## మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం



**-డిఆర్డిఎ డిఆర్ డిఓ మేన శ్రీను...**

**హసన్ పర్తి ఆగస్టు12(మనవార్త ప్రతినిధి):** రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, దానికి అనుగుణంగా పని చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డిఆర్ డిఓ మేన శ్రీను సిబ్బందికి సూచించారు. మంగళవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ లోని సమావేశ మందిరంలో హసన్ పర్తి మండల సెర్ప్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా డిఆర్ డిఓ మేన శ్రీను మాట్లాడుతూ. గ్రామాల్లో అర్హులైన మహిళలందరినీ పొదుపు సంఘంలో చేర్పించాలని, వృద్ధులను, కిషోర బాలికలను, దివ్యాంగులను గుర్తించి పొదుపు సంఘాలలో చేర్పించాలని సూచించారు. అదే విధంగా ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న పథకాల గురించి వివరించి, వాటిని సద్వినియోగం చేసుకునే విదంగా మహిళలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్ డిఓ బొజ్జ వెంకటేశ్వర్లు, శాంతి మండల సమాఖ్య అధ్యక్షురాలు పిట్టల స్వప్న, ఏపీఎం దాసరి నారాయణ, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు దుర్గం అనురాధ, అరుణ, సదానందం, మండల సిబ్బంది, గ్రామ సంఘాల ప్రతినిధులు, వివోఏ లు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల తిప్పలు..



**హుజూరాబాద్/ జమ్మికుంట, ఆగస్టు12( మన వార్త ప్రతినిధి):**

యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు. వర్షాలు కురుసు డటంతో వ్యవసాయ పనులు పందుకున్నాయి. యూరియా అవసర పెరిగింది. రైతులు ఎరువుల కోసం పడరాని పాటలు పడుతున్నారు. యూరియా బస్తాల కోసం సహకార సంఘాల వద్ద రైతులు కాపు కాస్తున్నారు. గంటల తరబడి లైన్లో నిలబడిన హెయిర్ దొరకపోవడంతో నిరాశ చెందుతున్నారు. హుజురాబాద్ నియోజకవర్గం జూపాక పిఏసిఎస్ సమాఖ్య వద్ద మంగళవారం ఉదయం నుంచే వర్షాన్ని సైతం లెక్కచేయకుండా యూరియా కోసం రైతులు బారులు తీరి తిప్పలు పడ్డారు. అవసరమైన ఎరువులు అందక పంట పెరుగుదల దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరిపడా యూరియా స్టాక్ అందుబాటులో లేకపోవడంతో కొంతమంది రైతులు తీవ్ర నిరాశతో వెనుదిరిగారు. అధికారులు యూరియా కొరత లేదని చెబుతున్న సకాలంలో అందకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. వెంటనే అదనపు స్టాక్ పంపిణీ చేసి, పంట సీజన్లో రైతుల ఇబ్బందులు తొలగించాలని ప్రభుత్వం, వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

## కేసిఆర్ ఆశయ సాధన కోసం పని చేస్తా - బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు మంగళ చిరంజీవి




**- కన్నూర్ లో ఘనంగా మంగళ చిరంజీవి జన్మదిన వేడుకలు.....**

**కమలాపూర్ మన వార్త ప్రతినిధి ( ఆగస్ట్ 12 )**

కమలాపూర్ మండల పరిధిలోని కన్నూర్ గ్రామం లో బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు మంగళ చిరంజీవి జన్మదిన వేడుకలు కన్నూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ చిరంజీవి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాకు మరో జన్మనిచ్చిన తల్లి లాంటిదని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల క్షేమం కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటానని, రాబోయే గ్రామపంచాయతీ ఎలక్షన్లలో బీఆర్ఎస్ పార్టీ తరపున నిలబడే అభ్యర్థుల గెలుపు కోసం తాను ఎల్లప్పుడూ కష్టపడుతూనే ఉంటానని రాబోయే గ్రామపంచాయితీ ఎలక్షన్ లలో బీఆర్ఎస్ పార్టీ విజయదుందుభి మోగించడం ఖాయమని ఆయన అన్నారు. నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి హరీష్ రావు కి, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి మరియు హుజురాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, నాయకులకు కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు.

## రాహుల్ గాంధీ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం..



**జమ్మికుంట, ఆగస్టు 12( మన వార్త ప్రతినిధి):**

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్.రాహుల్ గాంధీ అరెస్టు ఈసీ,బీజేపీల కుమ్మక్కుకు మరో సాక్ష్యం అనియూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండియా కూటానికి చెందిన 300 మందికి పైగా ఎంపీలు చేపట్టిన నిరసనలు పోలీసులు అడ్డుకోవడం చాలా హీనమైన చర్య అని, మీ అరెస్టులు ప్రజాస్వామ్య విలువలు పై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడు కి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కల్పించిందని ఆ హక్కును అడ్డుకునే అధికారం ఎవరికి లేదన్నారు. ఎన్నికల కమిషన్ మోడీ అమిత్ షా కనుసన్నాలో నడుస్తుందనీ, ఇటీవల రాహుల్ గాంధీ 2024 లో జరిగిన పార్లమెంటు ఎలక్షన్ పై అనేక అనుమానాలు ఉన్నాయని మీడియా సమావేశం పెట్టి విషయాలను చెప్పడం జరిగిందనీ, కర్ణాటక రాష్ట్రంలోని మహాదేవ్ అనే నియోజకవర్గంలో 40 మందితో 6 నెలలు రాహుల్ గాంధీ యొక్క టీం వర్క్ పని చేసిందనీ, అక్కడ ఎన్నీ దొంగ ఓట్లు ఉన్నాయని, అక్కడ ఎంతమంది ఓటర్లు ఉన్నారని తెలుసుకున్నారన్నారు. లక్ష దొంగ ఓట్లను గుర్తించారని, ఒకే ఇంటి నెంబరుతో దాదాపు పదివేల దొంగ ఓట్లను సృష్టించారని తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరుగుతున్న భారత ఎన్నికల కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అనుమానం వ్యక్తం చేశారు. ఒక్క మహదేవ్ అనే నియోజకవర్గంలో నకిలీ ఓట్లు సృష్టిస్తే, భారతదేశం మొత్తంలో అన్ని రాష్ట్రాల్లో ఎన్ని దొంగ ఓట్లను బిజెపి పార్టీ సృష్టించిందో విషయం స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. రాహుల్ గాంధీ కుటుంబం భారతదేశానికి సేవ చేయడానికి ఉందని వారి కుటుంబంలో ఎంతో మంది ప్రాణత్యాగం చేశారని, అయిన కూడా వారి కుటుంబం ఏనాడు సేవ చేయడానికి వెనుకాడలేదని తెలిపారు.

## నూతన రేషన్ కార్డులను అందజేసిన కాంగ్రెస్ నాయకులు...




**రామాయంపేట ఆగష్టు 12(మన వార్త ప్రతినిధి నరేందర్)** 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ పార్టీ కనీసం నిరుపేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్మరి రమేష్ చారి అన్నారు. రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో మంగళవారం కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తగా మంజూరైన 50 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందజేశారు. గ్రామానికి చెందిన 150 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డు జాబితాలో చేర్పించినట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్మరి రమేష్ చారి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్, గ్రామ ఉపాధ్యక్షులు బాలయ్య, ప్రధాన కార్యదర్శి మద్దూరి సిద్ధరాములు, డీలర్ యాదగిరి,కాంగ్రెస్ నాయకులు సిద్ధిరాములు, మహేందర్ రెడ్డి, ఎల్లం, కిష్టయ్య, సంజీవులు, రాకేష్, కమల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**హనుమకొండ ఆగస్టు 12(మనవార్త ప్రతినిధి):** భారీ వర్షాల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత శాఖలను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలలో అప్రమత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్ 7981975495 ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ, తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# చికిత్స పొందుతూ యువకుడు మృతి...



**శంకరపట్నం:ఆగస్టు 12(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన పిన్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి(25) చికిత్స పొందుతూ మృతి చెందాడు.రాజాపూర్ మాజీ సర్పంచ్ పిన్ రెడ్డి వసంత-నరసింహారెడ్డి దంపతుల కుమారుడు శ్రీకాంత్ రెడ్డి(లివర్ హైపటైటిస్) సమస్యతో గత 20 రోజులుగా హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.కాగా శ్రీకాంత్ రెడ్డి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.గ్రామంలో విషాద ఛాయలు అలుముముకున్నాయి.

# అశ్వారావుపేట హత్య కేసులో నజీర్‌కు జీవిత ఖైదు

**-డాక్టర్ చక్రధరరావు హత్య కోర్టు కఠిన తీర్పు....**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 12 మనవార్త ప్రతినిధి**
భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 12: అశ్వారావుపేటలో సంచలనం రేపిన డాక్టర్ హత్య కేసులో నిందితుడు షేక్ నజీర్‌కు జీవిత ఖైదు, రూ. 1,000 జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు వెలువరించారు. 2022 డిసెంబర్ 8న తిరుమలకుంట గ్రామానికి చెందిన ఆర్.ఎం.పీ. డాక్టర్ లింగాల చక్రధరరావు పేషెంట్‌ను చూడటానికి వెళ్ళి తిరిగి రాలేదు. మరుసటి రోజు వినాయకపురం సమీపంలోని మామిడి తోట వద్ద ఆయన మృతదేహం లభించింది. కుడి భుజం వద్ద పదునైన ఆయుధంతో దాడి చేసిన ఆనవాళ్లు దొరికాయి.దీని పై అశ్వారావుపేట పోలీసులు దర్యాప్తు జరిపి, తుమ్మలకుంట గ్రామానికి చెందిన షేక్ నసీర్ ఏ నజీర్ ఏ థంగ్లి ఈ హత్యకు పాల్పడినట్టు తేల్చి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. 22 మంది సాక్షుల వాంగ్మూలాలు, ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం కోర్టు నిందితుడిపై నేరం రుజువై కఠిన శిక్షను విధించింది.ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి వాదనలు వినిపించగా, అశ్వారావుపేట సబ్‌ఇన్స్పెక్టర్ వై. రాజు, కోర్టు నోడల్ ఆఫీసర్ డి. రాఘవయ్య, లైజన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు, కోర్టు డ్యూటీ పిసి బి. నాగేశ్వరరావు సహకరించారని తెలిపారు.

# అభివృద్ధికి నోచుకోని ఏడు గ్రామ పంచాయతీలు

**-వెలగని వీధిలైట్లు, లోపించిన పారిశుధ్యం....**
**-వీధుల్లో కుక్కలు స్వైర విహారం...**
**-మున్సిపల్ కమిషనర్ కన్నెత్తి చూడని వైనం...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 12 (మనవార్త ప్రతినిధి)**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం లోని ఏడు గ్రామపంచాయతీలను కార్పొరేషన్ లో కలిపి అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిపిన సంఘటన సుజాతనగర్ లో ఏడు గ్రామపంచాయతీలో స్పష్టంగా కనిపిస్తుందని ప్రజలు అనుకుంటున్నారు.సుజాతనగర్ మండలం 2016లో మండలాల విభజనలోవిభజన జరిగి సుజాతనగర్ మండలం ఏర్పడింది. సుజాతనగర్ మండలంలో 20 గ్రామపంచాయతీలు ఏర్పడి గత ప్రభుత్వంలో ఆ గ్రామపంచాయతీలకు సరైన నిధులను కేటాయించి అభివృద్ధి మార్గంలో నడిపించారు. గ్రామాలే పట్టణాలకు ఆయువు పట్టు. సుజాతనగర్ గ్రామపంచాయతీలో ఉన్నప్పుడు గ్రామాలలో సెక్రటరీలు గ్రామాలను సందర్శించి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో చురుకయినాకైన పాత్ర పోషించేవారు ఇప్పుడు ఆ పరిస్థితి సుజాతనగర్ లో ఏడు గ్రామ పంచాయతీలను కార్పొరేషన్ గా ఏర్పాటు చేసిన తర్వాత కనపడేలేదు. ఎక్కడ చూసినా పారిశుద్ధ్యం లోపించింది ఏడు గ్రామపంచాయతీలో ఏ గ్రామంలో సరైన సౌకర్యాలు మున్సిపాలిటీ అధికారులు కల్పించక ఎక్కడి కక్కడ కుప్పలు కుప్పలుగా పేరుకుపోయిన చెత్త చెదారంతో దుర్వాసన వెదజల్లుతూ నాలుగు డివిజన్లో ఉన్న గ్రామాల్లోకి వెళ్లాలంటే ఆ గ్రామాల్లో ఉన్న ప్రజలే ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలం సమీపించి రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు కార్పొరేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో పిరికేడు బ్లీచింగ్ పౌడర్ చల్లిన సంఘటన కనబడలేదు. సుజాతనగర్ ప్రధాన రహదారిపై రోజుకు నాలుగైదు టాక్టర్లు పెట్టి ఆ సుజాతనగర్ ప్రధాన రహదారి పైన ఉన్న చెత్తాచెదారాన్ని ఆ,ఆ షాపుల్లో వచ్చే వ్యర్థాల్ని తొలగించడంలో చురుకైన పాత్ర పోషిస్తున్న ఈ మున్సిపాలిటీ అధికారులు గ్రామాలలో పేరుకుపోయిన చెత్త గురించి పట్టించుకునే పరిస్థితి లేదు. మున్సిపల్ కమిషనర్ కార్పొరేషన్ ఏర్పడ్డ తర్వాత సుజాతనగర్ లో పర్యటించిన సందర్భాలు ఎన్నో వేళ్లపైన లెక్కించుకోవచ్చు అసలు ఆమె కార్పొరేషన్ ఆఫీస్ కి వస్తుందా లేదా అనేది తెలియని సమాధానం లేని ప్రశ్న. సుజాతనగర్ కార్పొరేషన్ కార్యాలయంలో అధికారుల పేర్లతో సమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేయకపోవడంతో అక్కడికి వచ్చే ప్రజలు వారి సమస్యలను ఎవరికి చెప్పుకోవాలి అర్థం కాక అయోమయంలో పడుతున్నారు.సుజాతనగర్ పాత గ్రామపంచాయతీ కార్యాలయంలో మున్సిపల్ అధికారుల పేర్లతో కూడుకున్న సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్న నేటికీ మిషన్ భగీరథ నీళ్లు రాని గ్రామాలు ఎన్నో సుజాతనగర్ నాలుగు డివిజన్ల కార్పొరేషన్ లో కనబడుతున్నవి. మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని ప్రతి గ్రామంలో దోమల మందు పిచికారి చేయించాలని పారిశుధ్యం పనులు ముమ్మరం చేసి చెత్తాచెదారని తొలగించి దుర్వాసన వెదజల్లే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలను, శుభ్రం చేయించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి విష జ్వరాల నుంచి గ్రామాలలో ప్రజలను కాపాడాలని సుజాతనగర్ డివిజన్లో ప్రజలు కోరుకుంటున్నారు. పై విషయాలను అధికారులు గమనించి సరైన ప్రాతిపదికతో గ్రామాలలో పర్యటించి రాబోవు విష జ్వరాల విపత్తు నుంచి కాపాడాలని, వీధిలైట్లను బ్లీచింగ్ పౌడర్ దోమల మందు పిచికారి చేయించాలని ఆ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు...



**చిన్న శంకరంపేట ఆగస్టు 12 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండలం కేంద్రంలోని మెదక్ చేగుంట రహదారిపై స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఎస్సై నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు, వాహనాలకు సంబంధించిన పేపర్లను పరిశీలించారు, ఈ సందర్భంగా ఎస్ఐ నారాయణ గౌడ్ మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా తమ వాహనాలకు సంబంధించిన పేపర్లు డ్రైవింగ్ లైసెన్సు ఇన్సూరెన్స్ పేపర్లు వెంట పెట్టుకోవాలని ఎస్ఐ నారాయణ గౌడ్ తెలిపారు, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు,

# దక్షిణ కాశి వేములవాడ ని దర్శించుకున్న సిద్ధ యోగి



**వేములవాడ ఆగస్టు 12 మన వార్త ప్రతినిధి**
ప్రపంచంలో ఏకైక సజీవ సిద్ధుడు "వాసి శివసిత్తం" ఇటీవల వేములవాడలోని పవిత్ర శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ దర్శనానికి విచ్చేసి ఘన స్వాగతం పొందారు. ఆలయ కమిటీ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, అర్చకులు, గో సంరక్షక ప్రాంత తొలి సభ్యులు ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు చేపూరి అశోక్,విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి గడప కిషోర్, మరియు స్వామివారి బృందం రాజా వర్ధన్ రెడ్డి,మహేష్,గో సంరక్షక సభ్యులు రేగురి లక్ష్మణ్, కావాళ్ల మహేష్, నిజాం నవీన్, మచ్చ వెంకటేష్ ఇతర భక్తులు కలిసి ఈ స్వాగతాన్ని నిర్వహించారు.సిద్ధుని ఆధ్యాత్మిక ప్రయాణం:సిద్ధ వాసి శివసిత్తం 30 సంవత్సరాలుగా ఆధ్యాత్మిక సేవలో నిమగ్నమై, కొల్లిమలలో 24 సంవత్సరాల ప్రాణాయామ తపస్సు అనంతరం స్వయంగా పరమశివుని నుండి "చిదంబర రహస్య సూత్రం" అందుకున్నారు. ఈ రహస్య సూత్రం తిరుమూలర్ మహాసిద్ధుని 909వ తిరుమంతిరం లో గోప్యంగా సంకేతీకరించబడింది కానీ, ఆయన శిష్యులకు ఇవ్వకుండా శరీరం విడిచిపెట్టడం వలన మానవలోకంలో ఇది కనుమరుగైపోయింది. 13 సార్లు జీవ సమాధి ప్రయత్నాల తరువాత, 5648 సంవత్సరాల తరువాత, శివుడు ప్రత్యక్షమై ఈ సూత్రాన్ని సిద్ధునికి ప్రసాదించారు. ఇది "ధ్యాన చక్రవర్తి" లేదా "నటరాజ తాండవం" అని పిలవబడుతూ ఏ విధమైన కర్మనైనా నాశనం చేసే శక్తిని కలిగి ఉంటుంది.సిద్ధ కరూరర్ శాప విమోచనం:సిద్ధ వాసి శివసిత్తం గారు ప్రధానంగా తంజావూరు బ్రహదీశ్వర ఆలయంలో ఇంకా జీవంగా ఉన్న సిద్ధ కరూరర్ శాపాన్ని తొలగించడానికి అవతరించారు. వెయ్యి సంవత్సరాల క్రితం, రాజరాజ చోళ మహారాజు అహంకారంతో మూడు రాజరాజేశ్వర శక్తి పీఠాలను జయించి, గురువు సిద్ధ కరూరర్ ను అవమానించగా, ఆయన "రాజరాజేశ్వర చిత్తం" శక్తిని నిర్వీర్యం చేసే శాపాన్ని ఇచ్చారు.ఈ శాపం కారణంగా గత 1000 సంవత్సరాలుగా భారతదేశంలో నిజమైన సామ్రాట్ అవతరించలేదు. ఈ శాపాన్ని తొలగించేందుకు సిద్ధుని వద్ద "అఖండ సామ్రాజ్య యోగం" శక్తి ఉంది, ఇది 51 శక్తి పీఠాల శక్తిని, ముఖ్యంగా రాజరాజేశ్వర చిత్తాన్ని మోసుకువస్తుంది.సమ్మర బీడం ఆధ్యాత్మిక కేంద్రం:సిద్ధుని ప్రధాన ఆధ్యాత్మిక కేంద్రం సమ్మర బీడం తమిళనాడు, తిరుచిరాపల్లి జిల్లా, మనచన్నల్లూరులో (శ్రీరంగం సమీపంలో) ఉంది. ఈ బీడం యొక్క ఆధార సూత్రం "ధర్మ రక్షణ జీవ కరుణ".అన్నోత్సవం భోజనాన్ని పూజగా భావించడం:సమ్మర బీడంలో "అన్నోత్సవం" అనే విస్తృత అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం అనేది దేవునికి భోజనం పెట్టినట్టే అన్న సిద్ధాంతంతో, భక్తులు, యాత్రికులు, పేదలు, ఆధ్యాత్మిక సాధకులకు నిత్యం పోషకాహార భోజనం వడ్డించబడుతుంది. పండుగల సందర్భాల్లో వేల మందికి అన్నదానం జరుగుతుంది.వేములవాడ ఆలయ చారిత్రక ప్రాధాన్యం:శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వేములవాడ చాళుక్యుల కాలంలో (750-930 జజు) నిర్మించబడింది. ఇక్కడి ధర్మ గుండం తీర్థం, ప్రత్యేకమైన కొడె మొక్కు సంప్రదాయం ప్రసిద్ధి చెందాయి.సిద్ధ వాసి శివసిత్తం తన ఆశీర్వచనాలు, ఉపదేశాలు, సేవా కార్యక్రమాల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానం, దయ, ధర్మ రక్షణ కలిసిన జీవన మార్గాన్ని ప్రజలకు చూపిస్తునరుఅలాగే సకల దేవతలు కొలువైన గోమాతను రక్షించాలని సిద్ధయోగి కోరారు వేములవాడలో ఇక్కడ గోశాలకు వంద ఎకరాలు రావడం హర్ష హర్షణీయమైనదని కొనియాడారు

# మానసిక వికలాంగుల భద్రత కోసం ఐరిస్ టెక్నాలజీ అమలు చేయాలని పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**వరంగల్ ఆగస్టు 12(మనవార్త ప్రతినిధి):**మానసిక వికలాంగుల భద్రత కోసం ఐరిస్ కెమెరా టెక్నాలజీని అమలు చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య నేడు పార్లమెంట్ లో ప్రశ్నించారు. వరంగల్ వంటి గ్రామీణ ప్రాంతాల్లో మానసిక వికలాంగుల గుర్తింపు, భద్రత కోసం ఐరిస్ ఆధారిత బయోమెట్రిక్ సిస్టమ్ ప్రయోజనాలపై,పైలట్ ప్రాజెక్టులు, నిధుల కేటాయింపు అవకాశాలపై ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని వివరణ కోరారు.దీనికి సమాధానంగా కేంద్ర సామాజిక న్యాయం సాధికారత శాఖ సహాయ మంత్రి బిఎల్ వర్మ ఈ టెక్నాలజీ అమలు చేయాలన్న ప్రతిపాదన ప్రస్తుతం మంత్రిత్వ శాఖ పరిశీలనలో లేదని తెలిపారు.ఈ సమాధానంపై డాక్టర్ కావ్య తీవ్ర నిరాశ వ్యక్తంచేశారు.ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఐరిస్ టెక్నాలజీ వలన మానసిక వికలాంగుల భద్రతలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చు అన్నారు.కేంద్ర ప్రభుత్వం కనీసం పైలట్ ప్రాజెక్టులు కూడా పరిశీలించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మానసిక వికలాంగుల సంక్షేమం పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దన్నారు.కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునరాలోచించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఐరిస్ కెమెరా టెక్నాలజీ పై సమగ్ర ప్రతిపాదనను సమర్పించనున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర అధికారులతో కలిసి ఈ టెక్నాలజీ అమలుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగాహాఎంపీ కోరారు.

# వేములవాడ: 100వ వారం హనుమాన్ చాలీసా పారాయణం




**వేములవాడ ఆగస్టు 12 మన వార్త ప్రతినిధి**
వేములవాడ అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో 100వ వారం హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు శ్రీధర్ పాల్గొన్నారు. హనుమాన్ చాలీసా పారాయణం ఆరోగ్యానికి, శాంతికి మేలని, ప్రతి హిందువు ఇంట్లో ప్రతిరోజూ పారాయణం చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా 108 పర్యాయాలు పారాయణం జరిగిందన్నారు.

# మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల చేయూత



**గజ్వేల్ ఆగస్టు 12 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇస్తారి కుటుంబాన్ని మంగళవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరామర్శించి ఆర్థిక సహాయంతో పాటు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇస్తారి కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తక్షణ సహాయంగా నెలకు సరిపడే నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందని ప్రభుత్వపరంగా భవిష్యత్తులో వారికి అన్ని విధాల అండగా ఉండే విధంగా ప్రయత్నిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి వెంకటేష్, నాయకులు చిమ్మి రెడ్డి, పొట్ట కరుణాకర్, అమరేందర్ రెడ్డి,రాజు,మల్లేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ



**-నిబంధనలు పాటించాలన్న డి.ఎస్.పి నరేందర్ గౌడ్.....**
**తూప్రాన్ ఆగస్టు 12 (మన వార్తా ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)**
తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని అల్లాపూర్ టోల్ ప్లాజా వద్ద మంగళవారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన వాహన తనిఖీలలో పోలీస్ సిబ్బంది ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి వాహనదారుడు తమ వాహనానికి సంబంధించిన సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, సీట్ బెల్టు ధరించాలని, గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల రవాణా చేసి పట్టుబడితే కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలు సీజ్ చేస్తామని డిఎస్పి హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, రాంగ్ రూట్లో వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైన వ్యక్తులపైన కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్సై శివానందం, ఎస్సై 2 యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్‌సభ, రాజ్యసభల్లో చెరో రెండు బిల్లులు ఆమోదం

మొదటి పేజీ తరువాత...

వెంటనే సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. డిప్యూటీ చైర్మన్ హరివంశ్ సభ్యులు అత్యవసర అంశాలను చర్చించాలని రూల్ 267 కింద ఇచ్చిన 29 నోటీసులను తిరస్కరించారు. పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడిన తరువాత ప్రతిపక్ష ఇండియా బ్లాక్ ఎంపిలు ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీ చేపట్టారు. మార్గమధ్యంలోనే వీరిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తిరిగి మధ్యాహ్నం రెండు గంటలకు ఉభయ సభలు ప్రారంభమయ్యాయి. అరెస్టయిన ప్రతిపక్ష ఎంపిలు విడుదల కాకపోవడంతో వారు సభకు హాజరుకాలేదు. దీంతో ప్రతిపక్ష ఎంపిలు లేకుండా సభను నిర్వహించారు. లోక్‌సభలో కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయా ప్రవేశపెట్టిన జాతీయ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు, నేషనల్ యాంటీ డోపింగ్ సవరణ బిల్లులను ఆమోదించారు. అనంతరం ఆదాయపు పన్ను బిల్లును కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు.

## సిబ్బందికి మూడు రోజులు సెలవులు రద్దు ...

మొదటి పేజీ తరువాత...

సమన్వయం చేసుకోవాలని అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశించారు. మొబైల్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్న ఆయన హైదరాబాద్‌లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. హైదరాబాద్‌లో హైడ్రా సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని, వరదల ప్రభావంపై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ ఆదిశించారు. భారీ వర్షాల సమయంలో ప్రజలు బయటకు రాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, స్కూల్స్, కాలేజీలు, ఐటీ సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి, తుమ్మల, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. భారీ వర్షాల దృష్ట్యా ముందస్తు చర్యలపై కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఉమ్మడి వరంగల్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, కుమురంభీం, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు భారీ వర్ష సూచనలు ఉన్నాయి. పలు జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో హెచ్చరికలను జారీచేసింది. భారీ వర్షాల సూచన నేపథ్యంలో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని అధికారులు సూచించారు అంతకు ముందు రేవంత్ రెడ్డి అటవీశాఖపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, సీఎం ఓఎస్‌డీ వేముల శ్రీనివాసులు, అధికారులు హాజరయ్యారు. ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని, అటవీ, రెవెన్యూ భూముల హద్దులు నిర్ధరించాలని సీఎం అధికారులను ఆదేశించారు. జంతువుల దాడి బాధితులకు వేగంగా పరిహారం అందించాలని, అధికారుల ప్రమోషన్లు, అవార్డులకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. అటవీ నిఘా కెమెరాలు ఐసీసీసీకి అనుసంధానం చేయాలని సూచించారు.

### ఖజానా జువెలర్స్ లో దొంగల బీభత్సం

## సిబ్బందిపై కాల్పులు

మొదటి పేజీ తరువాత...





అసిస్టెంట్ మేనేజర్ సతీశ్ పై కాల్పులు జరిపారు. దీంతో ఆయన కాలులోకి ఒక బుల్లెట్ దూసుకెళ్లింది. షాపు లోపల నగలు ఉన్న స్టాల్స్ ను పగులగొట్టారు. తుపాకీతో సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. ఈ దొంగల ముఠాలో మొత్తం ఆరుగురు సభ్యులు ఉన్నట్టు సమాచారం. దొంగలు దొరికిన కాడికి దోచుకుని పరారయ్యారు. జిల్లా సరిహద్దు పోలీసులను అధికారులు అప్రమత్తం చేశారు. పరారైన దుండగుల కోసం 10 ప్రత్యేక బృందాలతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనతో చందానగర్ లో భయానక వాతావరణం నెలకొంది.

## పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ గాంధీ ఆసుపత్రిలో వ్యక్తి మృతి...



**చిన్న శంకరంపేట ఆగష్టు 12 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండలం గవలపల్లి పంచాయతీ పరిధిలోని బంటుకుంట తండా కి చెందిన బానోత్ సుభాష్ వయస్సు (30) సంవత్సరాలు అప్పుల బాధ తాళలేక ఆగస్టు రెండో తేదీన పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ గాంధీ ఆసుపత్రిలో 11వ తేదీ మరణించాడు, అతనికి ముగ్గురు సంతానం కలరు. తల్లి బుజ్జి ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నారాయణహౌగౌడ్ తెలిపారు.

## యూరియా తక్కువ మోతాదులో వాడండి: నాస్కప్ చైర్మన్ కొండూరి రవీందర్రావు



**గంభరావుపేట ఆగస్టు 12 మన వార్త ప్రతినిధి..**
గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో, తక్కువ మోతాదులో యూరియా, పంటకు వాడాలని రైతులకు సూచించారు, ఒకవేళ ఎక్కువ మోతాదులో వాడితే, అనారోగ్యానికి గురవుతారని నాస్కప్ చైర్మన్ కొండూరు రవీందర్రావు తెలిపారు మరియు, పంట వేసేటప్పుడు భూసార పరీక్షలు చేయించుకొని పంట మార్పిడి చేసినట్లయితే లాభాలు ఉంటాయని తెలిపారు, పెసర, జీలుగు, వేసుకోవడం వల్ల నేల అభివృద్ధి చెందుతుంది, దానివల్ల అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ నారాయణరావు, మరియు వివిధ పార్టీ అధ్యక్షులు రైతులు, సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు

## తూప్రాన్ పోలీస్ సబ్ డివిజన్ క్రైమ్ రివ్యూ సమావేశం



**తూప్రాన్ ఆగస్టు 12 (మన వార్తా ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం సిఐలు, ఎస్సై లతో ఆగస్టు నెల క్రైమ్ రివ్యూ సమావేశం మంగళవారం నిర్వహించారు. జులై నెలలో నమోదైన కొత్త కేసులు, పాత పెండింగ్ కేసులు, ఇంకా పూర్తికాని విచారణలు, పెండింగ్ %చీదీఔం% పై సమీక్ష జరిగింది. సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి పనితీరు, భద్రతా చర్యలపై ప్రధానంగా చర్చించారు. అదేవిధంగా అధికారుల వద్ద పెండింగ్లో ఉన్న జీ 2, సిసి సి పిటిషన్ల పరిష్కారం పై పలు సూచనలు చేశారు. సమావేశంలో తూప్రాన్ సిఐ రంగాకృష్ణ గౌడ్, రామయంపేట సిఐ వెంకట రాజ గౌడ్, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్సైలు పాల్గొన్నారు.

## వాగులో గల్లంతయిన వ్యక్తి గాలిస్తున్న అధికారులు



**జహీరాబాద్ ఆగష్టు 12 (మన వార్త):** ఝరాసంగం మండలం పోట్ పల్లి గ్రామానికి చెందిన బోండా భాస్కర్ (45) గంగమ్మ తల్లికి పూజలు చేసిన అనంతరం నైవేద్యాన్ని నదిలో వదులుతున్న క్రమంలో ప్రమాద వశాత్తు కాలుజారి నదిలో కొట్టుకు పోయినట్లు తెలిసింది. సోమవారం ఉదయం 10 గంటల సమయంలో ఈ దుర్ఘటన చోటు చేసుకోగా, కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఝరాసంగం తహసిల్దార్ తిరుమల రావు, జహీరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టేందుకు ఫైర్, ఎన్డిఆర్ఎఫ్ సిబ్బందిని పిలిపించారు. మంగళవారం ఎన్డిఆర్ఎఫ్ ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని కాలువలో దిగి గాలింపు చర్యలు చేపట్టారు. గాలింపు చర్యలతో ఎలాంటి పురోగతి లేక పోవడంతో, మంగళవారం అధికారులు ఏం చేయలేక అక్కడ నుంచి వెళ్లి పోయారు. అనంతరం ఆర్డిఓ రాంరెడ్డి ఎన్డిఆర్ఎఫ్ సిబ్బందితో చర్చించగా, శవం ఎక్కడైనా కూరుకు పోయి ఉంటే పైకి వచ్చే అవకాశం ఉ ండదని, తర్వాత మెల్ల మెల్లగా శవం పైకి తేలుతుందని ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ఆర్డిఓ రామిరెడ్డికి వివరించారు. పోట్ పల్లి అల్గోల్ మధ్యలో గల నారంజ బ్రిడ్జి వద్ద ఈ సంఘటన జరిగింది. నారింజలో వాగులో గల్లంతైన బోండా భాస్కర్ కు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి చెరువులోపడి మృతి..



**జమ్మికుంట, ఆగస్టు 12( మన వార్త ప్రతినిధి):**
మతిస్థిమితం లేని వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులోపడి మృతి చెందినట్లు బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. జమ్మికుంట పట్టణానికి చెందిన మహమ్మద్ జబ్బర్( 64 ) మతిస్థిమితం సరిగా ఉండదు అని తనకి ఎలాంటి త్రాడు దొరికిన తన పాయింట్ నడుముకి కట్టుకునే అలవాటు ఉందని, మంగళవారం బహిర్భూమికి కని ఉదయం 9 గంటలకు ఇంటి నుండి బయటకు నాయిని చెరువు దగ్గరికి వెళ్లి ప్రమాదవశాత్తుగా అందులో పడిపోయి ఈత రాక చనిపోయి పైకి తేలి ఉ ండగా చుట్టు ప్రక్కన ఉన్న వ్యక్తులు చూసి తమకి తెలియజేయగా సంఘటన స్థలానికి చేరుకుని చూసేసరికి మహమ్మద్ జబ్బర్ అను అతడు చనిపోయి ఉన్నాడని మృతిని బంధువు మహమ్మద్ ఇమ్రాన్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుసీఐ తెలిపారు.

## చందాయిపేట పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధాకిషన్



**చేగుంట ఆగస్టు 12 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
చేగుంట మండలంలోని చందాయి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను జిల్లా విద్యాధికారి రాధా కిషన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ టీచింగ్ డైరీ రాయాలని, ఇంగ్లీషులో తెలుగులో వ్రాయడం, చదవడం, నేర్పించాలని పీఎం శ్రీ నిధులను సక్రమంగా వినియోగించాలని సూచించారు, ఉపాధ్యాయ బోధన తీరును ఆయన పరిశీలించారు. చందాయి పేటలో ఉన్న లైబ్రరీని గ్రామస్తులు కూడా ఉపయోగించుకునే విధంగా చూడాలని, విద్యార్థుల తల్లిదండ్రులు తల్లిదండ్రుల మీటింగ్ కు హాజరయ్యే విధంగా గ్రామస్తులు చూడాలని ఆయన అన్నారు. వృధాగా ఉన్న హాస్టల్ ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పబ్బ నగేష్, శోభన్, మజామిల్ తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అమర్ శేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్, రవీందర్, ఉపాధ్యాయులు విఠల్ రెడ్డి, వరాల నర్సింలు, శంకర్, యాదగిరి, సలీం, వీణ, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ పోలీస్ స్టేషన్ రైటర్ సాయిబాబాకు రివార్డ్ అందజేసి అభినందించిన డీఎస్పీ నరేందర్ గౌడ్



**తూప్రాన్, ఆగస్టు, 12. ( మన వార్త ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)**
తూప్రాన్ పోలీస్ డివిజన్ పరిధిలో అత్యుత్తమ సేవలు అందించిన తూప్రాన్ పోలీస్ స్టేషన్ రైటర్ సాయిబాబాను డిఎస్పి నరేందర్ గౌడ్ మంగళవారం రివార్డ్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ, ప్రజల భద్రత, చట్టవ్యవస్థ పరిరక్షణలో క్రమశిక్షణతో, నిబద్ధతతో పనిచేసే సిబ్బంది అందరికీ ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో తూప్రాన్ సిఐ రంగ కృష్ణ, రామాయంపేట సిఐ వెంకటరాజుగౌడ్, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, తూప్రాన్ ఎస్.ఐ శివానందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 2030 నాటికి ఈ మూడు ప్రమాదకర వ్యాధులు ఉండవు



బుడాపెస్ట్‌కు చెందిన ఒక వైద్య విద్యార్థి క్యాన్సర్, అంధత్వం, పక్షవాతం "2030 నాటికి పూర్తిగా నిర్మూలించబడవచ్చు" అని వెల్లడించిన తర్వాత ఒక ఆశ్చర్యకరమైన వైద్య వాదన ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు ఈ పరిస్థితులను ఎదుర్కోవడానికి అధునాతన టీకాలు, ఆధునిక చికిత్సలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగిస్తున్న తరుణంలో అతని వ్యాఖ్యలు.. ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. వైద్య విజ్ఞాన శాస్త్రం ఎంతో అభివృద్ధి చెందింది. వైద్య శాస్త్రంలో సాంకేతికత, చికిత్సా విధానాలు, రోగ నిర్ధారణ పద్ధతులు ఎన్నో రెట్లు మెరుగయ్యాయి. ఫలితంగా, ప్రజల జీవితకాలం పెరిగింది.. వ్యాధుల నుండి కోలుకునే అవకాశాలు మెరుగుపడ్డాయి.. అత్యంత ప్రమాదకరమైన వ్యాధులను నయం చేయడం ఇకపై కేవలం కల మాత్రమే కాదనే స్థాయికి వైద్య శాస్త్రం అభివృద్ధి చెందింది. వాటిని పూర్తిగా నిర్మూలించడానికి మనం కొన్ని అడుగుల దూరంలోనే ఉన్నట్లు కనిపిస్తోంది. బుడాపెస్ట్‌కు చెందిన ఒక వైద్య విద్యార్థి "క్యాన్సర్, అంధత్వం, పక్షవాతం 2030 నాటికి పూర్తిగా నిర్మూలించబడవచ్చు" అని ప్రకటించిన తర్వాత ఇటీవల ఒక ఆశ్చర్యకరమైన వాదన.. ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఈ డిజిటల్ సృష్టికర్త ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు ఈ పరిస్థితులను ఎదుర్కోవడానికి అధునాతన టీకాలు, ఆధునిక చికిత్సలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగిస్తున్నారు."2030 నాటికి పూర్తిగా నిర్మూలించబడే మూడు వ్యాధులు ఇక్కడ ఉన్నాయి. మొదటిది, క్యాన్సర్. కీమోను మర్చిపోండి, పరిశోధకులు ఇప్పుడు మీ రోగనిరోధక వ్యవస్థను సైన్యంలా కణితులపై దాడి చేయడానికి శిక్షణ ఇవ్వడానికి ఎ=చీూ క్యాన్సర్ వ్యాక్సిన్‌లను ఉపయోగిస్తున్నారు. వ్యక్తిగతీకరించిన వ్యాక్సిన్‌లు, జన్యు సవరణ, మందులు కూడా చివరి పరీక్ష దశలో ఉన్నాయి. క్యాన్సర్ త్వరలో చికిత్స చేయగలదని, నిర్వహించదగినదని.. ఇకపై ప్రాణాంతకం కాదని చాలా మంది నిపుణులు విశ్వసిస్తున్నారు." "రెండవది, అంధత్వం.. జన్యు సవరణ, మూల కణాలకు ధన్యవాదాలు చెప్పవచ్చు.. రెటీనా వ్యాధులతో బాధపడుతున్న రోగులు తిరిగి చూపును పొందుతున్నారు. ఇప్పటికే ప్రాజెక్టులు ఇద్దరు అంధ రోగులకు తిరిగి చూడటానికి సహాయపడ్డాయి.. ప్రైమ్ ఎడిటింగ్ అనే కొత్త సాంకేతికత వారసత్వంగా అంధత్వానికి కారణమయ్యే జన్యు ఉత్పరివర్తనలను సరిచేయగలదు." "మూడవది, పక్షవాతం. చైనాలో, పూర్తి పక్షవాతం ఉన్న ఇద్దరు వ్యక్తులు మెదడు ఇంప్లాంట్లు, వెన్నుపాము ఉద్దీపనల కలయికను ఉపయోగించి మళ్ళీ నడిచారు. మెదడు అక్షరాలా వెన్నెముక గాయాన్ని దాటవేసి నేరుగా కాళ్ళకు సంకేతాలను పంపింది" అని వైద్య విద్యార్థి క్రిస్ క్రిసాంథౌ జోడించారు.

# కుర్రభామలకు గట్టిపోటీ ఇస్తున్న త్రిష



సౌత్ ఇండస్ట్రీలో తోపు హీరోయిన్. దాదాపు రెండు దశాబ్దాలకు పైగా అందం, అభినయంతో సినీ పరిశ్రమను ఏలేస్తోంది. తెలుగుతోపాటు తమిళం, మలయాళం భాషలలో బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకుంటూ ఇప్పటికీ టాప్ హీరోయిన్ గా దూసుకుపోతుంది. ఓవైపు ఆమె నటించిన చిత్రాన్ని భారీ విజయాన్ని అందుకుంటున్నా.. పలు కారణాలతో నిత్యం వార్తలలో ఉంటుంది త్రిష. ఇటీవలే పొన్నియిన్ సెల్వన్, లియో వంటి హిట్స్ తర్వాత త్రిష క్రేజ్ మరింత పెరిగింది. ఇప్పుడు అజిత్ సరసన విడాముయార్చి, గుడ్ బ్యాడ్ అగ్లీ చిత్రాలతో మరిన్ని హిట్స్ ఖాతాలో వేసుకుంది. 'జోడి' సినిమాలో చిన్న పాత్రలో కనిపించిన తర్వాత మౌనం పెసియాదే మూవీతో హీరోయిన్‌గా గుర్తింపు పొందింది. తక్కువ సమయంలోనే పాన్ ఇండియా లెవల్లో తనదైన ముద్ర వేసింది. ఇప్పుడు దక్షిణ భారతదేశంలో అత్యంత డిమాండ్ ఉన్న నటిగా, అత్యధిక పారితోషికం తీసుకునే హీరోయిన్ గా మారింది. నివేదికల ప్రకారం త్రిష ఆస్తులు రూ.85 కోట్ల నుంచి రూ.100 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.5 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటుందట. అలాగే బ్రాండ్ ఎండార్సమెంట్స్, ప్రమోషన్స్ ద్వారా త్రిష సంపాదిస్తుంది.త్రిష చెన్నైలోని ప్రతిష్టాత్మక ప్రాంతంలో ఒక అందమైన, విలాసవంతమైన బంగ్లాను కలిగి ఉంది. అన్ని ఆధునిక సౌకర్యాలతో ఉన్న ఈ ఇంట్లో తన కుటుంబంతో కలిసి నివసిస్తుంది. హైదరాబాద్‌లోని కూడా ఆస్తి ఉందని సమాచారం. ఇక త్రిష వద్ద మెర్సిడెస్-బెంజ్ ఎస్-క్లాస్, 5 సిరీస్, రేంజ్ రోవర్ ఎవోక్ వంటి అధునాతన ఖరీదైన కార్లు ఉన్నాయి. ఈ కార్లు వారి స్టార్‌డమ్, ఆర్థిక స్థితిని మరింత హైలైట్ చేస్తాయి. త్రిష చేతిలో ప్రస్తుతం అనేక భారీ బడ్జెట్ సినిమాలు ఉన్నాయి. త్రిష స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతుంది. కాగా ఈ అమ్మడి వయసు 42 .. అయినా కూడా తరగని అందంతో కుర్రకారుని కట్టిపడేస్తుంది ఈ చిన్నది. ఏమాత్రం తగ్గని వన్నెతో కుర్ర హీరోయిన్స్ కు గట్టి పోటీ ఇస్తుంది. ఈ ముద్దుగుమ్మ లేటెస్ట్ ఫోటోల పై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

# విడుదలకు ముందే 'కూలీ' రికార్డు





సూపర్ స్టార్ రజనీకాంత్, లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో రాబోతున్న భారీ చిత్రం కూలీ. అగ్ర నటులు నాగార్జున, ఆమిర్ ఖాన్, ఉపేంద్ర, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం ఇండిపెండెన్స్ డే కానుకగా ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ మూవీకి సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్ ఇండియాతో పాటు ఓవర్సీస్ అంతటా మొదలైన విషయం తెలిసిందే. తాజాగా నార్త్ అమెరికాలో క్రేజీ రికార్డును అందుకుంది ఈ చిత్రం. విడుదలకు ఇంకా రెండు రోజులు ఉండగానే ప్రీ బుకింగ్స్ సేల్స్‌తోనే రెండు మిలియన్ల క్లబ్‌లో చేరిపోయింది. దీంతో నార్త్ అమెరికాలో ప్రీమియర్స్‌తోనే ఈ స్థాయిలో వసూళ్లు సాధించిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది.

# 'కన్యా కుమారి' వచ్చేది అప్పుడే




ప్రముఖ నటి మధు శాలిని సమర్పకురాలిగా రూరల్ లవ్ స్టోరీ 'కన్యా కుమారి' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 27న వినాయక చవితి సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. రిలీజ్ డేట్ పోస్టర్ లో శ్రీచరణ్.. గీత్ సైనీని ప్రేమగా ఎత్తుకుంటూ, ఆమె చేతులకు సీతాకోకచిలుక రెక్కలు అలంకరించినట్టుగా డిజైన్ చేయడం ఆకట్టుకుంది. 'ఆర్గానిక్ ప్రేమ కథ' అన్న ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమా టీజర్ ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. శ్రీకాకుళం బ్యాక్‌డ్రాప్‌లో సహజ వాతావరణంలో నడిచే ఈ లైఫ్ ఫీల్ కథ సినిమాటిక్ టచ్‌తో ఒక కొత్త ఫీల్ ని అందించనుంది. పల్లె అందాలు, ఆకట్టుకునే ప్రేమకథ, పండుగ వాతావరణంతో కన్యా కుమారి ఈ సీజన్‌లో మనసులను కట్టిపడేయడానికి సిద్ధంగా ఉంది.

# 300 కోట్లు సాధ్యమేనా నరసింహా



మహావతార్ నరసింహ సినిమా టైటిల్ కు తగ్గట్టే ఉగ్ర నరసింహావతారం చూపిస్తోంది. ఒకపక్క బ్రేక్ ఈవెన్లు కాక బడా ప్రొడ్యూసర్లు తలలు పట్టుకుంటే ఒక యానిమేషన్ మూవీ ఈ స్థాయిలో విధ్వంసం సృష్టించడం ఎవరూ ఊహించలేదు. నిన్నటితో రెండు వందల కోట్ల క్లబ్బులో అడుగులు పెట్టిన ఈ చిత్రం నెక్స్ట్ టార్గెట్ గా ట్రిపుల్ సెంచరీని పెట్టుకుంది. అయితే టచ్ కావడం కొంచెం కష్టంగానే ఉంది. ఎందుకంటే గురువారం ఒకే రోజు వార్ 2, కూలీ రెండూ రిలీజ్ కాబోతున్నాయి. ఇప్పటికే ఉన్న అంచనాల దృష్ట్యా వీటికి థియేటర్లు సర్దడమే ఎగ్జిబిటర్లకు మహా కష్టంగా ఉంది. అలాంటిది పాత సినిమాలు కొనసాగించే సీన్ లేదు. మెయిన్ సెంటర్స్ మినహాయించి తక్కువ స్క్రీన్లు అందుబాటులో ఉన్న బిసి కేంద్రాల్లో మహావతార్ నరసింహకు సెలవు ఇవ్వక తప్పదు. వీకెండ్ బుకింగ్స్ ఇప్పటికీ స్ట్రాంగ్ గా ఉన్నాయని, మూడో వారం వీకెండ్ లో కూడా టికెట్లు దొరకని పరిస్థితి మాములుగా పుష్ప లాంటి ప్యాన్ ఇండియా సినిమాలకు చూస్తామని, కానీ మహావతార్ నరసింహ వాటికి ధీటుగా నిలుస్తోందని ట్రేడ్ టాక్. ఇప్పటికీ చూడకుండా మిస్సయిన వాళ్ళు ఎట్టి పరిస్థితుల్లో థియేటర్లోనే ఎక్స్ పీరియన్స్ కావాలని వారాంతం టికెట్ల కోసం ఎదురు చూస్తున్నారు. హైక్ లేకుండా సాధారణ ధరలకే అమ్మడం నిర్మాతలకు సానుకూలంగా మారింది. లెక్కల సంగతి పక్కనపెడితే యునానిమస్ టాక్ తో దూసుకుపోయిన మహావతార్ నరసింహ ఫిలిం మేకర్స్ కు ఒక లెసన్ లాంటిది. కంటెంట్ బాగుంటే జనంఎంతగా నెత్తి మీద పెట్టుకుని చూస్తారనడానికి ఇంత కన్నా ఉదాహరణ అక్కర్లేదు.

# ఆసియాకప్ కోసం టీమిండియా సెలక్షన్



బెంగుళూరు: సెప్టెంబర్‌లో జరగనున్న ఆసియాకప్ వన్డే క్రికెట్ టోర్నీ కోసం టీమిండియా జట్టును ఎంపిక చేయనున్నారు. ఆగస్టు 19 లేదా 20వ తేదీన అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలక్షన్ కమిటీ భారత బృందాన్ని ప్రకటించనున్నది. అయితే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్పోర్ట్స్ సైన్స్ ఇచ్చే నివేదిక ఆధారంగా సెలక్షన్ కమిటీ వన్డే జట్టును ప్రకటిస్తుంది. ప్రస్తుతం వన్డే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా బెంగుళూరులోని అకాడమీలోనే బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. టాప్ ఫైవ్ బ్యాటర్ల జాబితాలో అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా ఉండే అవకాశాలు ఉన్నాయి. టీ20 ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం అభిషేక్ శర్మ నెంబర్ వన్ పొజిషన్‌లో ఉన్నాడు. గత సీజన్‌లో సంజూ శాంసన్ కూడా ఉత్తమ పర్ఫార్మెన్స్ ఇచ్చాడు. టెస్టుల్లో టాప్ ఫామ్‌లో ఉన్న శుభమన్ గిల్‌ను కూడా పక్కన పెట్టే పరిస్థితి లేదు. అయితే టాప్ ఆర్డర్‌లో మేటి పర్ఫార్మర్లు ఉన్న నేపథ్యంలో.. సెలెక్టర్లకు ఇప్పుడు సమస్యగా మారే అవకాశం ఉన్నది. యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ లాంటి బ్యాటర్లకు వన్డే జట్టులో చోటు దొరకడం డౌట్‌గా కనిపిస్తోంది. కేఎల్ రాహుల్ కూడా వన్డేల్లో కీపర్‌గా ప్లేస్ సంపాదించడం కష్టమే. ఎందుకంటే అతను మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసే పరిస్థితి లేదు. ఫస్ట్ కీపర్ ఛాయిస్‌లో సంజూ శాంసన్ ఉన్నాడు. ఇక సెకండ్ కీపర్ స్థానంలో జితేశ్ శర్మ, ధ్రువ్ జురెల్ ఉన్నారు. ఆ ఇద్దరు కూడా మంచి ఫామ్‌లో ఉన్నారు. ఆల్‌రౌండర్ పాత్రలో హార్దిక్ పాండ్యా ఫస్ట్ ఛాయిస్‌గా ఉన్నాడు. ఇక ప్రస్తుతం గాయంతో ఉన్న నితీశ్ కుమార్ రెడ్డికి చోటు దక్కకపోవచ్చు. శివం దూబేకు కూడా చోటు దక్కే అవకావం ఉన్నది. స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ల జాబితాలో అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ అందుబాటులో ఉన్నారు. స్పీడ్ బౌలర్లలో బుమ్రా, అర్షదీప్ తమ స్థానాలను ఫిక్స్ చేసుకున్నారు. ఇక ప్రసిద్ధ్ కృష్ణ.. హర్షిత్ రాణా మరో స్థానం కోసం పోటీపడనున్నారు.

# వెస్టిండీస్ జయకేతనం




పాకిస్థాన్‌తో జరిగిన రెండో వన్డేలో ఆతిథ్య వెస్టిండీస్ డక్‌వర్త్ లూ యిస్ పద్ధతిలో ఐదు వికెట్ల తేడాతో జయకేతనం ఎగుర వేసింది. వర్షం వల్ల మ్యాచ్‌ను 37 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. ఓపెనర్లు సైమ్ అయుబ్ (23), అబ్దుల్లా షఫిక్ (26) పరుగులు సాధించారు. సీనియర్ ఆటగాడు బాబర్ ఆజమ్ (0) ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. తలత్ (31), హసన్ నవాజ్ 36 (నాటౌట్) కాస్త మెరుగ్గా బ్యాటిం గ్ చేశారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన విండీస్ 33.2 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. కెప్టెన్ షాయ్ హెూప్ (32), షెర్ఫానె రూథర్‌ఫోర్ట్ (45), రోస్టన్ ఛేజ్ 49(నాటౌట్), జస్టిన్ గ్రీవ్స్ 26(నాటౌట్) మెరుగైన బ్యాటింగ్‌తో జట్టును గెలిపించారు. చెలరేగి ఆడిన రూథర్‌ఫోర్ట్ 3 సిక్సర్లు, 4ఫోర్లతో వేగంగా 45 పరుగులు సాధించాడు. ఈ గెలుపుతో విండీస్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 11తో సమం చేసింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com